

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 260 శనివారం 19 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

# డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ



- 52.08 లక్షల మంది రైతులకు ఫార్మర్ ఐడిలు
- 80 శాతం రాయితీపై కంటింజెన్సీ విత్తనాలకు రూ.200 కోట్లు
- పంటల బీమాకు 44 లక్షల దరఖాస్తులు.. రూ.16 వేల కోట్ల బీమా రక్షణ
- సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో మంత్రి అచ్చెన్నాయుడు

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతికతను రైతుకు చేరువ చేస్తూ, సాగు వ్యయాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు అండగా నిలుస్తూ డిజిటల్ వ్యవసాయం, పప్పుధాన్యాల స్వయం సమృద్ధి, ఎరువుల పారదర్శక పంపిణీ, పంటల బీమా, మార్కెటింగ్ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలుపుతున్నామన్నారు. హైదరాబాద్ లో - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర ముఠా గుట్టురట్టు

- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్
- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన నిందితులు
- వారిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్న అధికారులు

# పోర్టు ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఒకేసారి 28 ప్రాజెక్టులు.. 20,000 ఉద్యోగాలు
- రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు
- ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) - మిగతా3లో

# ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు

- ఏఐ స్కిల్స్ తప్పనిసరి
- నిమ్మకూరులో ఐఐటీ–జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం
- 10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
- సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం



## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో ‘దీదీ’కి షాక్

- బరిలో నుంచి తప్పుకున్న అభ్యర్థి
- కాంగ్రెస్‌కు మద్దతు
- బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం
- నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి తప్పుకున్న మమతా వర్గం అభ్యర్థి
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు నామినేషన్ ఉపసంహరణ





## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

- బర్త్‌డే విషెస్ చెప్పి పశ్చిమాసియా పరిణామాలపై చర్చ!
- ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజు సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ అధ్యక్షుడు
- పశ్చిమాసియా పరిణామాలు సహా ఇతర అంశాలపై ఇరువురు నేతల చర్చ



## ఓటు చోరీ.. అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- టీఎంసీ పార్టీ గుర్తును వాడొద్దని మమతా బెనర్జీ వర్గాన్ని ఆదేశించిన ఈసీ
- తీవ్రంగా ఖండించిన రాహుల్ గాంధీ
- “మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్.




## నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

- సుప్రీంకోర్టుకు చెప్పిన కేంద్రం
- ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని వెల్లడి

# అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్, అసెంబ్లీపై స్పైయర్ టవర్

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ 66వ అథారిటీ సమావేశం
- అసెంబ్లీ భవనంపై రూ.661 కోట్లతో స్పైయర్ టవర్ నిర్మాణానికి ఆమోదం
- రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.1548 కోట్ల టెండర్లకు గ్రీన్ సిగ్నల్
- విజయవాడ–గుంటూరును కలుపుతూ మాస్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థకు ప్రణాళికలు
- ఎకరం లోపు రైతులకు కూడా యాన్యుటీ చెల్లింపునకు సమావేశం అంగీకారం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 66వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. రాజధాని నగరానికి మకుటాయమానంగా నిలిచేలా అసెంబ్లీ భవనంపై 250 మీటర్ల ఎత్తైన స్పైయర్ టవర్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. స్పైయర్ టవర్, లిఫ్టుల నిర్మాణం కోసం రూ.661 కోట్ల వ్యయానికి సమావేశం అంగీకారం తెలిపింది. ప్రజాస్వామ్యానికి దేవాలయమైన అసెంబ్లీ భవనంపై నిర్మించే ఈ స్పైయర్, ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా, ఓ వ్యూ పాయింట్‌తో సహా నిర్మించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లోని ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) జోన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి - మిగతా3లో



## పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

- ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను ఖండించిన భారత్
- పాక్ నౌక ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ప్రమాదం జరిగిందన్న విదేశాంగ శాఖ
- 1991 ద్వైపాక్షిక ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

# పోర్టు ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

-మొదటిపేజీ తరువాయి

తీర్చిదిద్దడంతో పాటు, తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థను (ఎకో సిస్టమ్) నిర్మించాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు.



### నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల ను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించా రు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్-5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:**

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కడప జిల్లా -- రూ.950 కోట్ల పెట్టుబడి -- 90 ఉద్యోగాలు.

2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ -- నంద్యాల జిల్లా -- రూ.168.56 కోట్లు -- 600 ఉద్యోగాలు.

3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎ= టెర్రావాంట్ జీఎ) -- శ్రీ సత్యసాయి జిల్లా -- రూ.3,078 కోట్లు -- 1,300 ఉద్యోగాలు.

4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ -- కర్నూలు -- రూ.980 కోట్లు -- 250 ఉద్యోగాలు.

5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ -- విశాఖపట్నం -- రూ.100 కోట్లు -- 2,400 ఉద్యోగాలు.

6.డెలాయిట్ -- విశాఖపట్నం -- రూ.43.75 కోట్లు -- 2,500 ఉద్యోగాలు.

7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.9 కోట్లు -- 45 ఉద్యోగాలు.

8.వెరిడాటా హెల్త్ ఇంక్. -- అమరావతి -- రూ.4.5 కోట్లు -- 50 ఉద్యోగాలు.

9.క్వాన్‌ఫ్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.5 కోట్లు -- 30 ఉద్యోగాలు.

10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.35 కోట్లు -- 175 ఉద్యోగాలు.

11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 126 ఉద్యోగాలు.

12. శ్రిష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.100 కోట్లు -- 110 ఉద్యోగాలు.

13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.62 కోట్లు -- 300 ఉద్యోగాలు.

14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ -- మచిలీపట్నం -- రూ.8,000 కోట్లు -- 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష).

15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- పల్నాడు -- రూ.3,000 కోట్లు -- 2,000 ఉద్యోగాలు.

16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. -- శ్రీసిటీ, తిరుపతి -- రూ.150 కోట్లు -- 80 ఉద్యోగాలు.

17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ -- కుప్పం, చిత్తూరు -- రూ.215 కోట్లు -- 2,560 ఉద్యోగాలు.

18. దాల్మియా సిమెంట్ -- కడప -- రూ.395.23 కోట్లు.

19. అగర్వాల్ ఫౌండ్రీస్ -- నెల్లూరు -- రూ.549 కోట్లు -- 245 ఉద్యోగాలు.

20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.222.63 కోట్లు -- 300 ఉద్యోగాలు.

21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అనంతపురం -- రూ.254.06 కోట్లు -- 350 ఉద్యోగాలు.

22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- చిత్తూరు -- రూ.1,388.14 కోట్లు -- 1,000 ఉద్యోగాలు.

23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీ సిటీ, సత్యవేడు -- రూ.211.70 కోట్లు -- 30 ఉద్యోగాలు.

24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.530.65 కోట్లు -- 238 ఉద్యోగాలు.

25. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- విజయనగరం, తిరుపతి -- రూ.1,127 కోట్లు -- 195 ఉద్యోగాలు.

26. గ్రాండ్ తిరుపతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి -- రూ.188.11 కోట్లు -- 851 ఉద్యోగాలు.

27. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 600 ఉద్యోగాలు.

28. జేఎల్ అసోసియేట్స్ -- కడప -- రూ.53.25 కోట్లు -- 314 ఉద్యోగాలు.

# వైసీపీకి భీమిలి టెన్షన్

**విశాఖపట్టణం :** భీమిలి వైసీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆ పార్టీని వీడటం పొలిటికల్ ఈక్వేషన్స్‌ను మార్చేస్తుంది. గ్రేటర్ విశాఖ పరిధిలో ఉన్న భీమిలి రాజకీయంగా చాలా ప్రాముఖ్యత ఉన్న నియోజకవర్గం. ఈ సెగ్మెంట్‌లో పట్టు పెంచుకోవాలని వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో ప్రయోగాలు చేస్తూ వస్తుంది. ఒక్క 2019లో పార్టీ వేవ్ వచ్చినప్పుడు మినహా.. 2014, 2024లో రెండుసార్లు ఫ్యాన్ పార్టీ ఇక్కడ ఓడిపోయింది. అయితే ఇప్పుడు చిన్న శ్రీను తర్వాత భీమిలిలో వైసీపీకి పెద్దదిక్కెవరు అనేది బిగ్ క్వశ్చన్ మార్క్‌గా మారింది. పార్టీ, క్యాడర్ లీడర్లను ముందుండి నడిపించడమే కాకుండా..చిన్న శ్రీను ప్లేస్‌ను రీప్లేస్ చేసే లీడర్ ఎవరు.? మళ్లీ కొత్త నేతను తెరపైకి తెస్తారా.? విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌ను వైసీపీ అధిష్టానం భీమిలికి షిఫ్ట్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది.కొత్త చట్టాలను పరిశీలించండివిశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఇప్పటిదాకా పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే భీమిలిలో టీడీపీ ఏడు సార్లు గెలిచింది. కాంగ్రెస్ ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కోసారి గెలిచాయి. ఇక భీమిలిలో 2019లో వైసీపీ గెలిచినా రాజకీయంగా పట్టు సాధించలేకపోయింది. మూడు వర్గాలు ఆరు గ్రూపులు అన్నట్లుగా అంతర్గత కుమ్ములాటలతో సరిపెట్టారు. మరోవైపు భీమిలి వైసీపీ నాయకత్వ బాధ్యతలు ఎవరికి ఇచ్చినా వారు తప్పుకోవడం నెగెటివ్ సెంటిమెంట్‌గా టాక్ నడుస్తోంది. దాంతో విశాఖ జిల్లాలో రాజకీయంగా ఎంతో కీలకమైన ఈ నియోజకవర్గంలో వైసీపీ ఇప్పుడు అయోమయంలో పడిపోయినట్లు అవుతోంది.భీమిలి ఇంచార్జ్‌గా 2024 డిసెంబర్‌లో చిన్న శ్రీనుకు బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధినాయకత్వం. దాదాపుగా రెండేళ్ల పాటు ఆయన పార్టీ బాధ్యతలను చూస్తూ వచ్చారు. అంగబలం అర్ధ బలం ఉండటంతో పాటు బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయన భీమిలిలో వైసీపీని పటిష్టం చేసేందుకు ఎంతో కొంత శ్రమించారు. ఆయనే 2029 ఎన్నికల్లో భీమిలి నుంచి ఎమ్మెల్యేగా వైసీపీ తరఫున చేస్తారని అంతా అనుకున్నారు. కానీ స్థానిక ఎన్నికల ముందే ఆయన సడెన్‌గా ఫ్యాన్ నీడ నుంచి బయటకు వచ్చి సైకిలెక్కేశారు. దాంతో లోకల్ ఫైట్ దూసుకొస్తున్న వేళ వైసీపీ ఇక్కడ నాయకత్వ లేమితో సతమతమవుతోంది. వైసీపీ గడచిన మూడు ఎన్నికల్లో ఇద్దరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చింది. అందులో 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన కర్రి రాము అయితే అప్పట్లో ఓడిపోగానే వైసీపీకి రాజీనామా చేశారు.రాజకీయ వార్తలు చదవండి2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన అవంతి శ్రీనివాస్ భీమిలి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో కూడా ఆయనే పోటీ చేశారు. తీరా ఓటమి చెందగానే పార్టీకి రాజీనామా చేశారు. ఆయన ప్లేస్‌లో చిన్న శ్రీనును ఇంచార్జ్‌గా పెడితే..సరిగ్గా స్థానిక ఎన్నికల వేళ ఆయన సైకిల్ ఎక్కేయడంతో వైసీపీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. లోకల్ బాడీస్‌లో ఏకగ్రీవాలు జరగనిచ్చే ముచ్చటే లేదని వైసీపీ అంటోంది. కానీ భీమిలి సీటులో ఆ పార్టీకి ఇంచార్జే లేదు. ఒకవేళ ఇప్పటికిప్పుడు ఎవరిని తెచ్చిపెట్టినా కూడా ఆయన అందరికీ పరిచయం అయ్యేలోపే స్థానిక ఎన్నికల అయిపోతాయని అంటున్నారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన అన్ని విధాలుగా రాజకీయంగా పట్టు బిగించారు. దానికి తోడు భీమిలిలో జనసేన, టీడీపీ రెండూ కూడా బలంగా ఉన్నాయి. భీమిలి ఇంచార్జ్ విషయంలో వైసీపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి



## స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కొత్త బాధ్యతలు.

**విజయవాడ :** ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో కేర్ టేకర్లను నియమించనుంది. మొత్తం వి222 మందిని విద్యార్థుల సంరక్షణ కోసం నియామకం చేపట్టనుంది. ఈ హాస్టల్స్‌లో కేర్ టేకర్లుగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98 మంది మహిళా పోలీసులు, 124 మంది వీఆర్‌ఏలను నియమించాలని నిర్ణయించారు. త్వరలోనే వీరిని ఈ కేర్ టేకర్ పోస్టుల్లో నియమించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల సంరక్షణ కేర్ టేకర్లను నియమించనుంది. రాష్ట్రవ్యాప్తంగా కేర్ టేకర్లనుగా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98మహిళా పోలీసులు, 124మంది వీఆర్‌ఏలను నియమించాలని నిర్ణయించింది. ఈ కేర్ టేకర్ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తున్నారో ఇప్పటికే స్వర్ణ సచివాలయ అధికారులు బీసీ సంక్షేమశాఖ అధికారులకు నివేదిక పంపించారు. ప్రస్తుతం ఈ ఉద్యోగులంతా సర్ ప్రక్రియలో ఉన్నారు.. ఆ బాధ్యతలు ముగియగానే వసతి గృహాల్లో కేర్ టేకర్ విధుల్లో చేరనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 993 వసతి గృహాల్లో 85 వేల మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో 400కుపైగా హాస్టళ్లలో వార్డెన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వార్డెన్లకు రెండు, మూడు హాస్టళ్లకు ఇంఛార్జ్‌లుగా నియమించారు. ఈ సమస్యను గమనించిన ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా 222 మంది కేర్ టేకర్లను నియమించాలని నిర్ణయం తీసుకుంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల మహిళా పోలీసులు, వీఆర్‌ఏలు వార్డెన్ విధుల్ని నిర్వహిస్తారు. వసతి గృహాల్లో రోజూ మూడు పూటల విద్యార్థులకు అందుబాటులో ఉటంటారు.. వారందిరి పరిరక్షణ బాధ్యతల్ని కేర్ టేకర్లుగా వీరే నిర్వర్తించనున్నారు.హాస్టళ్లలో విద్యార్థులకు చిన్న చిన్న ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాల్ని ప్రభుత్వం సమకూరుస్తోంది. హ్యాంగర్లు, డ్రైయింగ్ హ్యాంగర్లు, బాత్‌రూంలో అవసరమైన వస్తువుల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని కోసం జిల్లా కలెక్టర్లకు రూ.4.95 కోట్ల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. అలాగే హాస్టల్స్‌లోకి దోమలు రాకుండా మస్కిటో ప్రూఫింగ్ ఏర్పాటు చేయిస్తోంది.. పారిశుద్ధ్య నిర్వహణకు శానిటేషన్ కిట్లు కూడా అందిస్తున్నారు. మొత్తం 16 జిల్లాలోని 130 హాస్టళ్ల పరిధిలో రూ.16.55 కోట్లు వెచ్చించి మరమ్మతులు చేయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఆదేశాలిచ్చింది. ఏపీపీఎస్సీ ద్వారా తొలిసారి అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అకడమిక్ పనితీరు, ఉన్నత విద్యాభ్యాసం, సర్వీసు అనుభవం, గ్రాడ్యుయేషన్ తర్వాత సీనియారిటీ ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు

## డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారానికి, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.

డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగంగా అగ్రిస్టాక్ అమల్లో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 60 లక్షల ?కవీ--ఓఐ అఛీ లబ్ధిదారుల్లో 52.08 లక్షల మందికి ఊ్చటర్ఝ్చట ఐఈలు సష్టించి 86.8 శాతం ప్రగతి సాధించామన్నారు. ఖరీఫ్--2026లో డిజిటల్ పంటల సర్వే ద్వారా సుమారు 68 లక్షల మంది రైతులకు చెందిన 97 లక్షల ఎకరాల పంట విస్తీర్ణాన్ని నమోదు చేశామని తెలిపారు. ఈ డేటాను పంట విస్తీర్ణం, దిగుబడి అంచనాలకు వినియోగిస్తున్నామని, అగ్రిస్టాక్‌ను ఎరువుల పంపిణీ, వీ?క కొనుగోళ్లు, ఉత్పత్తి అంచనాలు, ?కవీఊఆ్గతో అనుసంధానం చేస్తున్నామని వివరించారు.

సమగ్ర డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగించాలని మంత్రి కోరారు. భూ రికార్డుల అనుసంధానంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, జియో--రిఫరెన్స్ చేసిన గ్రామ పటాల ధ్రువీకరణను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అగ్రిస్టాక్ ఆధారిత కొనుగోళ్లు, పంటల బీమా తదితర సేవల కోసం వివిధ శాఖల మధ్య డేటా అనుసంధానాన్ని మరింత సులభతరం చేయాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ పప్పుధాన్యాల సాగులో రాష్ట్రం దాదాపు 99 శాతం లక్ష్యాన్ని సాధించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణం సుమారు 3.4 లక్షల హెక్టార్లు కాగా కంది, మినుము, పెసర పంటల్లో కొన్ని లక్ష్యాలను మించి సాగు నమోదైందన్నారు. పప్పుధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ కింద కంది, మినుముల 100 శాతం కొనుగోలుకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. స్వల్పకాలిక, కరువును తట్టుకునే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పశుగ్రాస పంటలను ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన పంటలకు ప్రభుత్వపరంగా బైబ్యాక్ భరోసా కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పంటల బీమా నమోదును ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టడంతో రైతుల నుంచి భారీ స్పందన లభించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మొత్తం 44 లక్షల దరఖాస్తులు అందగా, వీరిలో 18.83 లక్షల మంది రుణ రైతులు, సుమారు 26 లక్షల మంది రుణేతర రైతులు ఉన్నారని చెప్పారు. గత ఏడాది సుమారు 2 లక్షలుగా ఉన్న రుణేతర రైతుల నమోదు ఈ ఏడాది 26 లక్షలకు పెరగడం విశేషమన్నారు. సుమారు 17 లక్షల హెక్టార్లకు దాదాపు రూ.16 వేల కోట్ల బీమా రక్షణ కల్పించామని, మొత్తం ప్రీమియం సుమారు రూ.630 కోట్లు కాగా రైతుల వాటా దాదాపు రూ.270 కోట్లుగా ఉందని వివరించారు.

## అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్, అసెంబ్లీపై స్పియర్ టవర్

-మొదటిపేజీ తరువాయి

రూ.1548 కోట్లతో టెండర్లు పిలిచేందుకు అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండో దశ భూసమీకరణలోనూ ఎకరం కంటే తక్కువ భూమి ఉన్న చిన్న రైతులకు కూడా యాన్యుటీ చెల్లించే ప్రతిపాదనకు సమావేశం ఆమోదం తెలిపింది. దీంతో పాటు, హోటళ్లు, పాఠశాలలకు భూములు కేటాయిస్తూ మంత్రుల కమిటీ చేసిన సిఫార్సులకు కూడా అంగీకారం లభించింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాజధాని పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విజయవాడ, గుంటూరు సహా సమీప ప్రాంతాలను కలుపుతూ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఒక సమగ్ర మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ సిటీగా అభివృద్ధి చేస్తామని, భవిష్యత్ రెవెన్యూ మోడల్స్‌పై అధ్యయనానికి ఓ కమిటీని నియమిస్తామని తెలిపారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరాలను కలిపి అమరావతి ఒక మెగా సిటీగా రూపుదిద్దుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమరావతి బ్రాండ్‌ను దేశ, విదేశాల్లో మార్మోగేలా విస్తృత ప్రచారం చేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఇటీవల లడఖ్‌లో ఓ బాలుడు మన రాష్ట్ర బైకర్‌ను 'అమరావతి నుంచి వచ్చారా' అని అడగడమే ప్రజల మనసుల్లో రాజధాని ఎంతగా నాటుకుపోయిందో చెప్పడానికి నిదర్శనమని అన్నారు. "ప్రతీ పౌరుడూ ఇది నా నగరం అని భావించేలా అమరావతిని తీర్చిదిద్దాలి" అని ఆయన పేర్కొన్నారు. నగరంలో 50 శాతం పచ్చదనం, బయోడైవర్సిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని, కొండలు, నీటి వనరులను సుందర ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి బ్లూప్రింట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

**కీలక నిర్ణయాలు ఇవే..**

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

**సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి**

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాట్రన్‌కు ఆమోదం తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-260



ఆశావంతో నరః కశ్చిన్న న సీదతి జీవితే।
అంధకారే?పి దీపస్య జ్యోతిః మార్గం ప్రకాశయేత్॥
తాత్పర్యం. ఆశ అనేది చీకటిలో కనిపించే చిన్న దీపశిఖ వంటిది.ఎన్ని కష్టాలు ఎదురైనా ఆశను కోల్పోకూడదు.ఈ రోజు ఎదురైన పరిస్థితి శాశ్వతం కాదు;రేపు కొత్త అవకాశాలు మన ముందుకు రావచ్చు.నిరాశ మన దృష్టిని సమస్యపైనే నిలిపితే, ఆశ పరిష్కారం వైపు మన అడుగులను నడిపిస్తుంది.చిన్న వెలుగు కూడా చీకటిని తొలగించగలిగినట్లే, చిన్న ఆశ కూడా జీవితానికి కొత్త దిశను చూపగలదు.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## పెండ్లూరు గ్రామంలో రాముల గుడి నిర్మాణానికి భూమి పూజ





వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 18

వేముల మండలం పెండ్లూరు గ్రామంలో శ్రీ రాముల గుడి నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డిలి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భరత్ రెడ్డి , పేర్ల శేషారెడ్డి , శ్రీనాథ్ రెడ్డి , రఘునాథ్ రెడ్డి , పుష్పనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పెండ్లూరు గ్రామ టీడీపీ నాయకులు చంద్రవర్ధన్ రెడ్డి , ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.శ్రీ రాముల వారి ఆశీస్సులతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై, గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.

## కల్పవృక్ష వాహనంపై గోవుల గోపన్న అలంకారంలో శ్రీమలయప్ప

**భక్తులను కటాక్షించిన శ్రీదేవి భూదేవి సమేత**





తిరుమల కదిలించే వార్త 18 సెప్టెంబర్

తిరుమలలో శ్రీమలయప్ప శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శుక్రవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు కల్పవృక్ష వాహనంపై గోవుల గోపన్న అలంకారంలో భక్తులను కటాక్షించారు. తిరుమాడ వీధుల్లో అంగరంగ వైభవంగా సాగిన వాహనసేవలో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. కల్పవృక్ష వాహనం -- కోరికలు తీర్చే దివ్య వాహనం క్షీరసాగర మథనంలో ఉద్భవించిన దివ్య సంపదల్లో కల్పవృక్షం ఒకటి. కోరిన ఫలాలను ప్రసాదించే కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించిన శ్రీనివాసుడు భక్తులకు సర్వాభీష్టాలను ప్రసాదించే దివ్యరూపంలో దర్శనమిచ్చారు.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా గణపతి లడ్డుకు పోటాపోటీగా వేలంపాట..

**-దక్కించుకున్న చల్ల నాగేంద్ర బాబు**



లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 18

లింగాల మండలం రామన్నుతలపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో కొలువుదీరిన శ్రీ మహా గణపతి నిమజ్జన వేడుకల సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాట అత్యంత ఉత్సాహభరితంగా, పోటాపోటీగా సాగింది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన చల్ల నాగేంద్ర బాబు శ్రీ మహా గణపతి లడ్డును దక్కించుకున్నారు. గణనాథుని ప్రసాదంగా స్వీకరించే లడ్డును దక్కించుకోవడం ద్వారా తమ కుటుంబానికి ఆ గణపతి ఆశీస్సులు, సిరిసంపదలు లభిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నమ్మకంతోనే గ్రామస్థులు వేలంపాటలో భారీ ఉత్సాహంతో పాల్గొని పోటీ పడ్డారు. చివరికి చల్ల నాగేంద్ర బాబు అత్యధిక పాటకు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేశుని నామస్మరణతో ప్రాంతమంతా మార్మోగించారు. వేలంపాట విజయవంతంగా ముగియడంతో భక్తులందరూ ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యుత్ వినియోగదారులకు సోలార్ రూఫ్ టాప్ పై అవగాహన సదస్సు

**-ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర ప్రసాదు**

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 18




పీఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజిలి యోజన సేవా సేతు క్యాంపు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు సోలార్ రూఫు టాప్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే విద్యుత్తు వినియోగదారులు ప్రతి ఒక్కరు కూడా సోలార్ వాడటం వలన సోలార్ రూట్ టాప్ విద్యుత్తు సామర్థ్యం (లోప్) ప్రభుత్వ రాయితీ ఒక కిలోవాటుకు 30 వేల రూపాయలు, రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు ,మూడు కిలో వాట్లకు 70 వేల రూపాయలు ఖర్చవుతుందని అవుతుందని ప్రతి ఒక్కరు కూడా సోలార్ బిగించు కోవడం వలన విద్యుత్ ఆదా అవుతూ కరెంటు బిల్లు కూడా చాలావరకు తగ్గుతుందని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు గురు మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, స్టేట్ బ్యాంకు టౌన్ బ్రాంచ్ మేనేజర్ విజయకుమార్, ఏ ఈ రమేష్ రెడ్డి, తదితర విద్యుత్తు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పాతర్లపల్లి వైద్య సిబ్బంది గైర్హాజరు పై ఎంఎల్ఏ ఎన్ఈఆర్ ఆగ్రహం







**-ప్రజా పిర్యాదులతో పి హెచ్ సి ను ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ ఆకస్మిక తనిఖీ**
**-సిబ్బంది పనితీరు పై అసంతృప్తి ఆగ్రహం**
**-మందుల కొరతపై ఆరా**
**-స్వయంగా అనారోగ్య బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే**
**-వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

-కదిలించే వార్త :- రణస్థలం సెప్టెంబర్ - 18,

రణస్థలం మండలం పాతర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ఈఆర్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన వారితో ఎం ఎల్ ఏ ఎన్ఈఆర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక తనిఖీ సమయంలో కొంతమంది వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది విధులకు తప్పనిసరిగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో మందుల కొరతపై కూడా ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. పేద, సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. మందుల కొరత, సిబ్బంది గైర్హాజరు తదితర సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకు వెళ్లారు. పాతర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తిష్టవేసిన సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అవసరమైన మందులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇకపై గ్రామాల్లో వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ తెలిపారు. ప్రజలకు వాద్యసేవలు అందించటంలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయనతో పాటు కూటమి నేతలు పలువురు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహన సేవలో ఆకట్టుకున్న రాజస్థాన్ ఘూమర్ నృత్యం

**-8 రాష్ట్రాల నుంచి 21 కళాబృందాలు.. 551 మంది కళాకారుల సాంస్కృతిక సందడి**
**-నాలుగు ఉత్తమ కళాబృందాలకు టీటీడీ ఈవో సన్మానం**

తిరుమల కదిలించే వార్త 18 సెప్టెంబర్





తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శుక్రవారం ఉదయం జరిగిన కల్పవృక్ష వాహన సేవలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక ప్రదర్శనలు వాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి. 8 రాష్ట్రాల నుంచి 551 మంది కళాకారులు ఎనిమిది రాష్ట్రాలకు చెందిన 21 కళాబృందాల్లో 551 మంది కళాకారులు తమ అద్భుతమైన ప్రదర్శనలతో తిరుమాడ వీధులను కళా వైభవంతో నింపారు. రాజస్థాన్ ఘూమర్, కర్ణాటక డొల్లు కుణిత, సుగ్గి కుణిత, మహారాష్ట్ర డ్రమ్ విన్యాసాలు, తెలంగాణ బతుకమ్మ, రాస్--గర్బా, ఉత్తరాఖండ్ సంప్రదాయ కళారూపాలు, ఆంధ్రప్రదేశ్ కూచిపూడి, చెక్కభజన, డప్పు నృత్యం, జాలరి నృత్యం, కోలాటం తదితర కళారూపాలు భక్తులను అలరించాయి. వివిధ రాష్ట్రాల సంప్రదాయ కళల సమ్మేళనంతో తిరుమాడ వీధులు కళా వైభవాన్ని సంతరించుకోగా, కల్పవృక్ష వాహనంపై శ్రీ మలయప్పస్వామివారి దివ్య మంగళ దర్శనం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది.

**-నాలుగు ఉత్తమ కళాబృందాలకు ఈవో సన్మానించారు**

వాహనసేవలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాలుగు కళాబృందాలను టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర శాలువతో సన్మానించారు.- ఎస్వీ సంగీత నృత్య కళాశాల -- శ్రీ బాలాజీ బృందం, భరతనాట్యం, పుత్తూరు, ఆంధ్రప్రదేశ్ -- 23 మంది. అన్నమాచార్య ప్రాజెక్టు -- శ్రీ కెంచప్ప బృందం, సుగ్గి కుణిత, కర్ణాటక -- 23 మంది. - దాస సాహిత్య ప్రాజెక్టు -- శ్రీ రాహుల్ ముఖర్జీ బృందం, ఒడిస్సీ, వారణాసి, ఉత్తరప్రదేశ్ -- 27 మంది. - హిందూ ధర్మ ప్రచార పరిషత్తు -- శ్రీ కె. నాగరాజు బృందం, డొల్లు కుణిత, బెంగళూరు, కర్ణాటక -- 30 మంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా వివిధ రాష్ట్రాల కళాకారులు అందిస్తున్న ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారమే ప్రజా దర్బార్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 సెప్టెంబర్



తిరుపతి రూరల్ ప్రజల సమస్యలపై తక్షణ పరిష్కారమే తెలుగుదేశం పార్టీ పెట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం అని తిరుపతి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జేబీ శ్రీనివాస్ పేర్కొన్నారు. తిరుపతి పార్లమెంట్ కార్యాలయం లో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి తో కలిసి అర్జిదారుల నుంచి వినతులు స్వీకరించారు. నగర వాసుల సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలకు వచ్చిన సమస్యలను తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నాము. తిరుమలకు సీఎం పర్యటన వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో వైసీపీకి కడుపు మంట తో వారి సోషల్ మీడియా తిరుమల లడ్డూలో పీచు వచ్చిందని అసత్యాలను ప్రచారం చేయడం ప్రారంభించారు. దేవుడు జోలికి వెళ్లిన ప్రతిసారీ ఏమి జరిగిందో చూసారు. గత ఎన్నికల ముందు కల్తీ నెయ్యి, పరకామణి వల్ల ఏ పరిస్థితుల్లోకి వెళ్లారో చూసారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి ఇప్పుడు లడ్డూ లో పీచు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దేవుడు పైన అసత్య ప్రచారాలు మానుకోండి, రాబోయే ఎన్నికల్లో దానికి శిక్ష తప్పకుండా పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తిరుపతి మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, నాయకులు యశ్వంత్ రెడ్డి, మన్యం శ్రీనివాసులు, ఆర్పీ శ్రీనివాసులు, ముని రామయ్య, ఆముదాల తులసీ, సుబ్బు యాదవ్, దుడ్డు నాగభూషణం, రేవతి, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# బి. మఠంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ: కొండను చదును చేస్తున్న భూ బకాసురులు!

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 18


ప్రభుత్వ భూములు, కొండలను ఆక్రమించేందుకు కొందరు భూ బకాసురులు యథేచ్ఛగా తెగబడుతున్నారు. బి. మఠం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ రేకలకుంట రెవెన్యూ పొలంలో ఉన్న కొండ ప్రాంతాన్ని భారీ యంత్రాల (జెసిబిల) సహాయంతో తొలగిస్తూ చదును చేస్తుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**-అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

పగటిపూటే భారీ యంత్రాలతో కొండను తొలిచేస్తూ, రెవెన్యూ భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అసలు ఈ కొండ ప్రాంతంలో పనులు చేపట్టేందుకు అనుమతులు ఉన్నాయా? లేక అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకునే కుట్ర జరుగుతోందా? అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కళ్లముందే ప్రభుత్వ భూమి కరిగిపోతున్నా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**-విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. కొండను చదును చేస్తున్న ప్రాంతాన్ని అధికారులు స్వయంగా పరిశీలించి, పనుల వెనుక ఉన్న అనుమతులు, ఉద్దేశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఇది అక్రమ ఆక్రమణగా తేలితే, ఈ చర్యలకు పాల్పడిన బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బి. మఠం మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# బ్రహ్మంగారిమఠంలో రూ.3 కోట్ల సిజిఎఫ్. నిధులతో ఈశ్వరీదేవి మఠం అభివృద్ధి: ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 18

పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ ఈశ్వరీదేవి మఠం అభివృద్ధికి రూ.3 కోట్ల సిజిఎఫ్ నిధులు మంజూరయ్యాయని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఆయన స్థానిక నాయకులు, ఆలయ అధికారులతో కలిసి శుక్రవారం శ్రీకారం చుట్టారు. మఠం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేసిన అనంతరం, ఎమ్మెల్యే శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక క్షేత్రాల సమగ్ర అభివృద్ధితో పాటు, ఇక్కడికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. మంజూరైన సిజిఎఫ్ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ, పనులను వేగవంతంగా మరియు గుణాత్మకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.





కార్యక్రమంలో కడప జిల్లా దేవదాయ శాఖ అధికారి శ్రీ శంకర్ బాలాజీ, ఎంపీడీవో రామచంద్ర రెడ్డి, ఎమ్మెల్యే సోదరులు పుట్టా ప్రభాకర్ యాదవ్, స్థానిక ఎంపీపీ వీరనారాయణరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాణాల మల్లికార్జున రెడ్డి, సోమిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెల్లటూరు సాంబశివరెడ్డి, ముదుమాల పోలిరెడ్డి, పూజ శివ యాదవ్, మేకల సుధాకర్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణ -- మనందరి బాధ్యత

-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 18

పులివెందుల అర్బన్ పరిధిలోని యర్రంరెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం 'ఫ్రైడే -- డ్రై డే' కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్త, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దోమల వృద్ధికి అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇళ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

-ప్రతి శుక్రవారం 'ఫ్రైడే -- డ్రైడే' పాటించాలి

ప్రతి శుక్రవారం ఇంటితో పాటు పరిసర ప్రాంతాల్లోని నీటి నిల్వలను పరిశీలించి, అవసరం లేని నీటిని తొలగించాలని సూచించారు. కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల



కుండీలు, ఖాళీ డబ్బాలు, నీటి తొట్టెలు తదితర వాటిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. నిల్వ నీటిలో దోమల లార్వాలు కనిపిస్తే వెంటనే వాటిని తొలగించి, పాత్రలను శుభ్రం చేయాలని సూచించారు. ప్రధాన నివారణ చర్యలు: నీటి నిల్వ పాత్రలను ఎల్లప్పుడూ మూతపెట్టి ఉంచాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వారానికి ఒకసారి కూలర్లు, నీటి తొట్టెలు, ఇతర నీటి పాత్రలను పూర్తిగా శుభ్రం చేయాలి. దోమల నివారణకు దోమతెరలు, ఉపయోగించాలి. సాధ్యమైనంత వరకు ఇంటి తలుపులు, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసుకోవాలి. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, వాంతులు, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. వైద్యుల సూచన లేకుండా



మందులు స్వయంగా వాడకూడదు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జ్వరం వంటి లక్షణాలు కనిపించినప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైతే వెంటనే వైద్యులను సూచించారు. దోమల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రతి కుటుంబం వారానికి ఒక రోజు పది నిమిషాలు కేటాయించి నీటి నిల్వలను పరిశీలిస్తే దోమల వృద్ధిని గణనీయంగా అరికట్టవచ్చు. డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత" అని సిద్దయ్య తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, శ్రీమతి ప్రశాంతి, ఆశా కార్యకర్త నాగేశ్వరీతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిదర్శనంగా లింగాల పోలీసులు

-నిమజ్జన జాతరలో లింగాల పోలీసుల సేవా భావం.

-విధుల్లోనే కాదు వేడుకల్లోనూ ముందుండే ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి

లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 18

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిదర్శనంగా లింగాల పోలీసులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు, యువత పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్టమైన ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రధాన కూడళ్లు, నిమజ్జన మార్గాల్లో నిరంతరం బందోబస్తు నిర్వహిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి నిమజ్జనానికి తరలివెళ్తున్న భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ తగిన సూచనలు అందించారు. నిమజ్జన సమయంలో తొందరపాటు లేకుండా జాగ్రత్తగా ఉండాలని, వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించవద్దని, యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే ఉత్సవాలను మరింత ప్రశాంతంగా



నిర్వహించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి కేవలం విధులకు మాత్రమే పరిమితం కాకుండా భక్తులతో కలిసి సరదాగా, సంతోషంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు అధికారి తమతో కలిసి ఉత్సవాల్లో మమేకం కావడంతో భక్తులు, యువత ఎంతో ఉత్సాహంగా స్పందించారు. ఎస్ఐతో కలిసి పలువురు భక్తులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. పోలీసులు ప్రజలతో కలిసిమెలిసి వ్యవహరించడం ఇరువర్గాల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత పెంచుతోందని భక్తులు అభిప్రాయపడ్డారు. నిమజ్జన వేడుకల్లో బందోబస్తు బాధ్యతలను నిర్వర్తిస్తూనే, మరోవైపు భక్తులతో స్నేహపూర్వకంగా మెలిగిన ఎస్ఐ తీరు అందరినీ ఆకట్టుకుంది.



ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరిగేలా పోలీసులు తీసుకున్న చర్యలను, వారి మృదుస్వభావాన్ని ప్రజలు అభినందించారు. లింగాల పోలీసులు చూపిస్తున్న ఈ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ప్రజల్లో పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచుతోందని పలువురు కొనియాడారు.

# రాయలసీమ జలాలపై బీటెక్ రవికి అరకొర జ్ఞానం

-ప్రశాంతంగా ఉన్న పులివెందులను అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చారు

-ఎన్నికలు ఎలా నిర్వహించిన ఎదుర్కొంటాం

-బీటెక్ రవి వ్యాఖ్యలపై వైకాపా నేతల మండిపాటు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 18

పోలవరం ప్రాజెక్టు వెలిగొండ ప్రాజెక్టు మరియు రాయలసీమ జలాలపై బీటెక్ రవికి అరకొర జ్ఞానం మాత్రమేనని, ప్రశాంతంగా ఉన్న పులివెందులను అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చారని, రానున్న ఎన్నికలు ఎలా నిర్వహించిన ప్రజా క్షేత్రంలో విజయం సాధిస్తామని పులివెందుల వైకాపా నేతలు పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు వైకాపా నేతలు పార్నపల్లి కిషోర్, ఖాదర్ భాషా, లక్ష్మీ ప్రసన్న, చంద్రమౌళి మరియు రాజశేఖర్ తదితరులు బీటెక్ రవి వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ఎత్తును కేంద్రం 41.15 మీటర్లకే పరిమితం చేస్తే చంద్రబాబు ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయకుండా రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి మోదీ ముందు మోకరిల్లడం వాస్తవమని, జగన్ ప్రభుత్వంలో కాపర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్,స్పిల్ వే, పోలవరం భూ నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వంటి కీలకమైన పనులు శరవేగంగా పూర్తి చేశారని, పులివెందులలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో 430 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ నిర్మిస్తే దానిని నిర్వీర్యం చేశారని, జగన్ మోహన్ రెడ్డి సాక్షాత్తు మోదీ ముందే రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మాకు వేరే ఎజెండా లేదని నిర్భయంగా చెప్పారని, రాయలసీమ జలాల పై చంద్రబాబు ద్రోహం గురించి సాక్షాత్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వస్తావిచారని, దీని పై బిటెక్ రవి సమాధానం చెప్పాలని, బిటెక్ రవి అధికారంలో ఉండి కూడా రైతులకు నీళ్లు ఇవ్వలేక సీబీఆర్ కు వెళ్లి గేట్లు ఎత్తుదాం అని అవినాష్ రెడ్డిని పిలవడం రైతుల పట్ల నీ భాద్యతా రాహిత్యానికి నిదర్శనం,అసలు ఇంతవరకు శ్రీశైలం నుంచి గండి కోట, చిత్రావతి ప్రాజెక్ట్ లకు నీటిని విడుదల చేయకుండా కాలయాపన చేయడం రైతుల పట్ల మీ చిత్తశుద్ధికి నిదర్శనమని, టీడీపీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్నా పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేయడానికి నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదని, అధికారం లేకున్నా, పులివెందుల ప్రజల కోసం, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం దాదాపు మూడు కోట్ల ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత వైఎస్ జగన్, వైయస్ అవినాష్ రెడ్డి దని,



పులివెందులను అన్నివిధాలుగా దోచుకొనే నువ్వు, నీ అనుచరులు ఎక్కడ పులివెందుల ను స్వంత ఇంటి లాగా భావించి అభివృద్ధి పరిచిన వైఎస్ కుటుంబం ఎక్కడ , ఇప్పటి వరకు పులివెందుల లో రియల్ ఎస్టేట్ , మిగతా ఎటువంటి వ్యాపారాలు లేక, ధరలు విపరీతంగా పెరిగి, ప్రజలు మీ పాలన ను ఛీత్కరించుకుంటున్నారు, పులివెందుల ప్రజలు నిన్ను మూడు దఫాలుగా తిరస్కరించడం జరిగింది , ఈ దఫా కూడా నీకు నీ పార్టీ అభ్యర్థి కి డిపాజిట్ లు కూడా రాకుండాచేయడానికి పులివెందుల ప్రజలు సిద్ధంగా ఉన్నారు, నువ్వు ఏ పద్ధతి లో ఎన్నికలు జరిపినా ధీటుగా ఎదుర్కొని విజయం సాధించడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా సిద్ధంగా ఉందని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.

# పోలవరం ఎత్తు తగ్గించింది జగనే

-పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి

-పులివెందుల మున్సిపల్ పోరుకు టీడీపీ సిద్ధం

-అవినాష్ రెడ్డి అనుచరుడి కేసుపై 'సిట్' విచారణకు డిమాండ్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 18

ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టులను గాలికొదిలేసి,ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురదజల్లడం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ నిర్వహించిన మీడియా సమావేశంపై స్పందిస్తూ పలు కీలక అంశాలను ఆయన లేవనెత్తారు.?పోలవరం పూర్తి ఎత్తు 45.72 మీటర్లు కాగా, దానిని 41.15 మీటర్లకే పరిమితం చేయాలని కేంద్ర పోలవరం అథారిటీకి లేఖ రాసింది స్వయంగా జగనే. ఇందుకు సంబంధించిన అధికారిక పత్రాలు తమ వద్ద ఉన్నాయన్నారు.?వైసీపీ పాలనలో పోలవరం పనులు కేవలం 2 నుంచి 3 శాతం మాత్రమే జరిగాయని ప్రాజెక్టు సామర్థ్యాన్ని తగ్గించి, రూ.30 వేల కోట్ల కేంద్ర నిధులు నిలిచిపోయేలా చేసింది జగనే అని సీఎం చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు నీరివ్వడం,వెలుగొండను ప్రారంభించడం చూసి ఓర్వలేకే ఈ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.?కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (KRMB) నిబంధనలపై కనీస అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారు. ?పోతిరెడ్డిపాడు నికర జలాలపై కాకుండా మిగులు జలాల ఆధారంగా వరద వచ్చినప్పుడు మాత్రమే నడుస్తుందన్న సంగతి జగన్‌కు తెలియదా??చిత్రావతి రిజర్వాయర్‌లో ప్రస్తుతం 3.4 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉండగా తాగునీటి అవసరాలకే 3.9 టీఎంసీలు అవసరం అవుతాయని ప్రాధాన్యతా క్రమంలో తాగునీటికే మొదటి హక్కు ఉంటుందని రాజకీయ స్వార్థం కోసం రైతులను 'జలదీక్షల' పేరిట రెచ్చగొట్టడం తగదన్నారు. ?కడప ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి వ్యవహారాలపై ఇప్పటికే జిల్లా ఎస్పీతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం అని తెలిపారు.?అంబకపల్లెకు చెందిన పక్కీరారెడ్డి అదృశ్యం,అనుమానాస్పద మృతి కేసులో డీఎన్ఏ పరీక్షలను సైతం తారుమారు చేశారని సమగ్ర నిజాలు నిగ్గుతేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు వేయాలన్నారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సింహాద్రిపురంలో నామినేషన్ పత్రాలు చించివేసి,బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్న



చరిత్ర వైసీపీదే అని రాబోయే పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా పోటీ చేస్తామని,ఇప్పటికే టీడీపీ అభ్యర్థి ఎంపిక పూర్తయిందని తెలిపారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి పులివెందుల ప్రజలు ఈసారి టీడీపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## ఈనెల 22తో ముగియనున్న 'ఈ-పంట' నమోదు గడువు

-ఏవో రామాంజులు రెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 18

ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించి రైతులు సాగు చేసిన పంటల నమోదు గడువు ఈనెల 22వ తేదీతో ముగియనుందని మండల వ్యవసాయ అధికారి (ఏవో) ఏ.వి.రామాంజులు రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని రైతులందరూ వెంటనే తమ సమీప రైతు సేవా కేంద్రాలను (RSK) సందర్శించి వివరాలు సరిచూసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ?పంట సాగు చేసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి, 'ఈ-పంట' జాబితాలో పేర్లు నమోదయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని,జాబితాలో పేర్లు ఉన్న రైతులందరూ ఆర్బీకేల్లో బయోమెట్రిక్ వేసి ఈ-కేవైసీ (e-KYC) ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు.ఉచిత పంటల బీమా (క్రాప్ ఇన్సూరెన్స్),రాయితీ ఎరువులు,ప్రభుత్వం ద్వారా మద్దతు ధరకు పంట ఉత్పత్తుల కొనుగోలు వంటి సంక్షేమ ఫలాలు అందాలంటే ఈ-పంట నమోదు అత్యంత ఆవశ్యకం అని ?పంట సాగు చేసి ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు నిర్లక్ష్యం చేయకుండా ఈనెల 22వ తేదీలోగా రైతు సేవా కేంద్రాల వద్ద నమోదుతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను ముగించుకోవాలని ఏవో స్పష్టం చేశారు.

## నాగిశెట్టిపల్లెను పట్టించుకునే నాథుడే లేడా?

-స్మశానాలకు సీసీ రోడ్లు.. బతికున్నవారికి బురద దారులు!

-వరుస కథనాలు వచ్చినా స్పందించని యంత్రాంగం







బ్రహ్మంగారిమఠం, సెప్టెంబర్ 18:

ఆకాశంలో కాస్త మబ్బు పట్టినా.. చిన్నపాటి చినుకు రాలినా.. నాగిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని పలు కాలనీల ప్రజల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వర్షం పడితే బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. నడవడానికి దారి లేక, మురుగునీరు--బురదలోనే నిత్యం నరకయాతన అనుభవిస్తున్న దుస్థితి. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టిపల్లె పంచాయతీ ఎస్సీ కాలనీ, సహాయ నగర్, ఎన్. గొల్లపల్లె, ఆరోగ్య నగర్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులు పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి.

-స్మశానాలకు సీసీ రోడ్లు.. మనుషులుండే కాలనీలకు మోక్షం లేదా?

బ్రహ్మంగారిమఠం మండలంలోని పలు పంచాయతీల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఊరి చివర పొలాలకు వెళ్లే దారుల్లో, గడ్డివాముల వద్ద, చివరకు స్మశాన వాటికల వద్ద కూడా సీసీ రోడ్లు నిర్మిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. అయితే దశాబ్దాలుగా ఇళ్లను నిర్మించుకుని నివాసముంటున్న సహాయ నగర్, ఎన్. గొల్లపల్లె, ఆరోగ్య నగర్ వీధులకు మాత్రం సీసీ రోడ్లు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. స్మశానాలకు రోడ్లు వేస్తున్న నాయకులకు.. బ్రతికున్న మనుషులు పడుతున్న ఇబ్బందులు కనిపించడం లేదా?" అంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-వరుస కథనాలు వచ్చినా.. కదలని అధికార యంత్రాంగం

నాగిశెట్టిపల్లె పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలపై గతంలో పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమైనప్పటికీ అధికారుల్లో చలనం కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజా సమస్యలపై మీడియా దృష్టికి తీసుకెళ్లినా, సంబంధిత అధికారులకు స్వయంగా విన్నవించినా పరిష్కారం మాత్రం కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-పాముల బెడదతో వణుకుతున్న పాత సచివాలయం

పాత సచివాలయ భవనంలో విషసర్పాలు, కీటకాలు సంచరిస్తుండటంతో ప్రజలు, ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారనే ఆరోపణలు గతంలో వెలువడ్డాయి. అయినప్పటికీ భవన భద్రతపై అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు.

-బోసిపోతున్న నూతన సచివాలయం

నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు చెబుతున్నారు. భవనం సిద్ధంగా ఉన్నప్పటికీ మౌలిక వసతులు లేక నిరుపయోగంగా మారిందని నాగిశెట్టిపల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-అటకెక్కిన పలు హామీలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికైన నేపథ్యంలో తమ గ్రామంలో స్మశాన వాటికతో పాటు ఇతర సమస్యలు పరిష్కారమవుతాయని స్థానికులు ఆశించారు. అయితే ఇప్పటివరకు ఆ హామీలు అమలుకు నోచుకోలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

-చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్లే..

గతంలో పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి సమస్యలను వివరించినా, మీడియా ద్వారా తమ గోడును వెల్లడించినా పరిస్థితిలో మార్పు రాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మా సమస్యలు తీరాలంటే.. మా పంచాయతీలో అభివృద్ధి జరగాలంటే.. గ్రామస్తులుగా మేమింకా ఏం చేయాలో అధికారులే చెప్పాలి" అంటూ వారు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు.

-ఓట్లప్పుడు హామీలు.. గెలిచాక పలకా బలపం మాయం!

ఎన్నికల సమయంలో "ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురండి.. వెంటనే పరిష్కరిస్తాం" అంటూ హామీలు ఇచ్చిన నాయకులు, గెలిచిన తర్వాత గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఓట్ల సమయంలో ఓనమాలు నేర్పించి.. గెలిచాక పలకా బలపం మరిచిపోయినట్లుగా నాయకుల తీరు ఉందని మండిపడుతున్నారు.

-ఇప్పటికైనా నిద్రమత్తు వీడేనా?

ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నాగిశెట్టిపల్లె పంచాయతీలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సహాయ నగర్, ఎన్. గొల్లపల్లె, ఆరోగ్య నగర్ వీధుల్లో యుద్ధప్రాతిపదికన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని, నూతన సచివాలయానికి విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం, బాధితులకు పరామర్శ కార్యక్రమాలలో ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 18



ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం, అనారోగ్యం బారిన పడిన బాధితులకు పరామర్శించి భరోసా కల్పించే కార్యక్రమాలను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిర్వహించారు. శుక్రవారం పులివెందులలోని తన ఇంటి ఆవరణ నందు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించగా వివిధ సమస్యలను వినతులను ఎంపీ దృష్టికి తీసుకురాగా సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు అదేవిధంగా ఇటీవల కాలంలో అనారోగ్యం బారిన పడి చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నటువంటి బాధితులను పరామర్శించి భరోసా కల్పించే ప్రయత్నం చేశారు వాటిలో భాగంగానే లింగాల మండలం కామసూత్ర గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు తిప్పమ్మ గారి చంద్రశేఖర్ రెడ్డిని మరియు అదే విధంగా పులివెందులకు చెందిన వైకాపా నేత అంజినప్ప కుటుంబ సభ్యులను పులివెందుల వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు ఇతర నేతలతో కలిసి బాధితులను పరామర్శించి అధైర్య పడవద్దు అని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ దేవుని దయతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల వైకాపా నేతలు మరియు పులివెందుల మున్సిపల్ నేతలు నాయకులు ప్రజలు మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వినాయక చవితి వేడుకలు

**-ఘనంగా నిమజ్జన కార్యక్రమం**





**సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 18**

సింహాద్రి పురం లో ముగిసిన వినాయక నిమజ్జనం మండల కేంద్రమైన సింహాద్రి పురం బస్టాండ్ వద్ద గత 5 రోజులుగా నిర్వ హిస్తున్న వినాయక ఉత్యవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ముగిసాయి వినాయక విగ్రహం ప్రత్యేక వాహనం లో ఏర్పాటు చేసి మహిళల కోలాట ప్రదర్శన ద్వారా నిమజ్జనానికి తరలించారు స్వామి వారి లడ్డూ వేలం పాటలో కూరగాయల రామాంజనేయ రెడ్డి నరసమ్మ దంపతులు రూ లక్ష రూపాయలకు దక్కించుకు న్నారు మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది 5 రోజులపాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం లు నిర్వ హించారు కార్యక్రమం లో వినాయక కమిటీ సభ్యులు దాతలు తదితరులు పాల్గొన్నారు దీంతో మండలంలో ఈరోజుతో వినాయక విగ్రహం ల నిమజ్జనం కార్యక్రమం లు ప్రశాంతంగా ముగిసాయి

# పులివెందుల మున్సిపల్ షాపుల బహిరంగ వేలం

**-సెప్టెంబర్ 28న నిర్వహణ**

**-పులివెందుల కదిలించే వార్త**



పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న షాపు గదులను నెలవారీ అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.గెజిట్ నం. 33/2024,56/2024 నిబంధనల ప్రకారం మూడేళ్ల కాలపరిమితికి ఈ వేలం ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ నెల 28వ తేదీ (సోమవారం) సాయంత్రం 4:00 గంటలకు మున్సిపల్ కమిషనర్ సమక్షంలో వేలం జరుగుతుంది.ఆసక్తి గల అభ్యర్థులు అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటల లోపు పురపాలక సంఘ కార్యాలయంలో ?100 చెల్లించి దరఖాస్తు ఫారాలు పొందాల్సి ఉంటుంది. నియమ నిబంధనలు,ఖాళీ గదుల వివరాల కోసం వార్డు సచివాలయాలలోని వార్డు అడ్మిన్ సెక్రటరీలను గానీ, కార్యాలయ పనివేళల్లో (ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు) నోటీస్ బోర్డును గానీ పరిశీలించవచ్చని పేర్కొన్నారు.తదుపరి వివరాల కోసం మున్సిపల్ రెవెన్యూ విభాగాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఆకాశంలో మూషిక వాహనుని రూపంలో మేఘాలు.

**-( ఆకాశంలో అద్భుత దృశ్యం)**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 18**



పులివెందుల నుండి గణనాథుని నిమజ్జనోత్సవానికి బయలుదేరిన భక్తులకు వేముల చెరువు సమీపంలో ఆకాశంలో మూషిక వాహన రూపంలో మేఘాలు గణేశుని ప్రతిరూపాన్ని సంతరించుకోవడం అందరిని అలరించింది. సాయంత్రం సమయంలో ఆకాశం మేఘావృతమైన పరిస్థితుల్లో భక్తులందరూ గణేషుని నామస్మరణతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం పూర్తి చేసుకుని, ఆనంద పారవశ్యంలో తేలియాడుతున్న తరుణంలో ఆకాశంలో మూషిక వాహన రూపంలో గణేశుని ప్రతిమ మేఘాల రూపంలో ప్రత్యక్షం కావడంతో భక్తులందరూ, ఇది ఆ దేవదేవుడు గణపతి మహిమేనని భావిస్తూ, భక్తిశ్రద్ధలతో నమస్కరించి, దేవుణ్ణి ప్రార్థించడం జరిగింది.

# రైతులు ఇనాం భూములను రిజిస్ట్రేషన్ చేసుకోండి

**-తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి**

**కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 18**



రైతులు ఇనాం భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని జిల్లా కలెక్టర్ కల్పించారని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రీసర్వేలో ఇనాం భూములను రైత్వారీ పట్టాగా నమోదు చేయడంతో వాటికి 1-బీ రావడం లేదని అలాగే రిజిస్ట్రేషన్ కూడా కావడం లేదన్నారు. మండలంలోని గంగవరంలో 86 మంది, విభరాపురంలో 132 మంది రైతులకు చెందిన రైత్వారీ పట్టా భూముల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆర్డీవో ద్వారా క్లియరెన్స్ ఇవ్వడంతో వారంతా ఇక నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రెండో విడతలో ఇదే తరహాలో ఉన్న మండలంలోని 12 గ్రామాల్లోని 1630 మంది రైతులకు చెందిన భూములను క్లియర్ చేసి రిజిస్ట్రేషన్కు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

# పలుగురాళ్లపల్లె పీహెచ్‌సీలో హెచ్‌డీసీ సమావేశం

**-నూతన గదులను ప్రారంభించిన ఎంపీపీ**



**బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 18**

మండల పరిధిలోని పలుగురాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)లో గురువారం హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ (హెచ్ డి సి) సమావేశం నిర్వహించారు. హెచ్ డి సి చైర్మన్, బి.మఠం ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ వి.జాన్సీ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ నిధులతో నూతనంగా పునరుద్ధరించిన రెండు గదులతో పాటు, ఆపరేషన్ థియేటర్‌గా వినియోగించేందుకు పైఅంతస్తును ఎంపీపీ, ఎంపీడీఓలు ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని ఓపీ, ల్యాబ్, ప్రసూతి గది, మందుల గదులను పరిశీలించి, అక్కడి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ---మారుమూల ప్రాంతమైనప్పటికీ, సరైన ప్రయాణ వసతులు లేని పరిస్థితుల్లో కూడా పీహెచ్‌సీ సిబ్బంది ప్రజలకు 24 గంటల పాటు నిరంతర వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వర్లు, పీహెచ్ఎన్ కె.వెంకటమ్మ, వి.సారలమ్మ, ఫార్మసిస్ట్ పవన్ కుమార్, పీహెచ్‌సీ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక స్వామి మండపానికి భవితా కేంద్రం చిన్నారులు

**వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంపల్లె భవితా కేంద్రం దివ్యాంగ చిన్నారులను శుక్రవారం వినాయక స్వామి మండపానికి తీసుకెళ్లారు. చిన్నారులు వినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఆధ్యాత్మిక వాతావరణంలో సమయం గడిపే అవకాశం కల్పించారు. భవితా కేంద్రం నిర్వాహకులు, సిబ్బంది చిన్నారులను మండపానికి తీసుకెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించారు.





# నందిపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**-ప్రశాంత నిమజ్జనానికి సీఐ నరసింహులు సూచనలు**

**వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**

గణేష్ విగ్రహాల నిమజ్జన బందోబస్తు విధుల్లో భాగంగా సీఐ నరసింహులు నందిపల్లి చెరువును శుక్రవారం పరిశీలించారు. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సీఐ సూచించారు.





# విద్యుత్ షాక్‌తో మాజీ ఆర్మీ ఉద్యోగి మృతి

**-పొలంలో తెగిపడిన విద్యుత్ వైర్ తగిలి దుర్ఘటన**

**వేముల సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**

వేముల మండలం దుగ్గనగారిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి రాజుల కేశవరెడ్డి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఆర్మీలో సేవలందించి పదవీ విరమణ చేసిన ఆయన స్వగ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం, ఈదురుగాలులు వీయడంతో విద్యుత్ లైన్ తెగి ఆయన పొలంలో పడిపోయినట్లు సమాచారం. ఈ విషయం తెలియని కేశవరెడ్డి శుక్రవారం తన పొలంలోని మోటార్‌ను ఆన్ చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు తెగిపడిన విద్యుత్ వైర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది.ఈ ఘటనతో దుగ్గనగారిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ లైన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# యూపీఐ పై విపక్షాల ఆరోపణలు వాస్తవాలను వక్రీకరించడమే

**-గణాంకాలే సమాధానం.. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**

దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి ప్రతీకగా నిలిచిన యూపీఐపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకు పరిమితమవుతున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ యూపీఐ కేవలం ఒక చెల్లింపు యాప్ కాదని, బ్యాంకులు, వినియోగదారులు, చిన్న వ్యాపారులు, రైతులు, చిరు వ్యాపారులను అనుసంధానించే డిజిటల్ చెల్లింపుల మౌలిక వ్యవస్థ అని పేర్కొన్నారు.2016-17లో 1.78 కోట్ల వార్షిక లావాదేవీల స్థాయి నుంచి యూపీఐ వినియోగం భారీగా పెరిగిందని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం 2026 జూలైలోనే యూపీఐ ద్వారా 2,366 కోట్ల లావాదేవీలు జరిగి, వాటి విలువ రూ.29.9 లక్షల కోట్లుగా నమోదైందన్నారు. యూపీఐ 11 విదేశీ దేశాల్లోనూ అందుబాటులో ఉందని తెలిపారు.యూపీఐ ఛార్జీల విషయంలో ప్రజలను అయోమయానికి గురిచేసే ప్రచారం సరికాదని హరిప్రసాద్ అన్నారు. సెప్టెంబరు 15న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే (పి 2పి ) యూపీఐ లావాదేవీలు పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయని చెప్పారు. రూ.2,000 వరకు జరిగే పి 2ఎం లావాదేవీలతో పాటు చిన్న వ్యాపారుల కోసం జీరో-ఎండీఆర్ పరిధిలోని లావాదేవీలకు కూడా ఛార్జీలు ఉండవని తెలిపారు. దీంతో సుమారు 96 శాతం పి 2ఎం లావాదేవీలు ప్రభావితం కావని కేంద్రం స్పష్టం చేసిందన్నారు. రూ.2,000కు మించిన నిర్దిష్ట పి 2ఎం లావాదేవీలకు 0.4 శాతం వర్తిస్తుందని, రూ.75 వేలకుపైబడిన లావాదేవీలకు ఒక్కో లావాదేవీపై గరిష్ఠంగా




రూ.300కు పరిమితం చేస్తారని కేంద్రం తెలిపిందన్నారు. ఎం డి ఆర్ అనేది వినియోగదారులపై ప్రభుత్వం విధించే పన్ను కాదని, చెల్లింపు వ్యవస్థలోని బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, యాప్ ప్రొవైడర్ల వంటి భాగస్వాముల మధ్య ఉండే వ్యవస్థాగత చార్జ్ అని వివరించారు.యూపీఐ భద్రత విషయంలో బ్యాంకులు, ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐ వ్యవస్థలు రిస్క్ ఆధారిత పరిమితులు, భద్రతా ప్రమాణాలు, మోసాల నివారణ చర్యలను అమలు చేస్తున్నాయని హరిప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు యూపీఐకి సంబంధించిన సమాచారాన్ని అధికారిక వనరులైన ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి తెలుసుకోవాలని సూచించారు.దేశంలో కోట్లాది మంది రోజువారీగా ఉపయోగిస్తున్న యూపీఐ వ్యవస్థపై విమర్శలు చేసే ముందు అధికారిక గణాంకాలను పరిశీలించాలని ఆయన అన్నారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే ప్రచారానికి బదులుగా డిజిటల్ చెల్లింపులను మరింత సురక్షితంగా, అందుబాటులోకి తీసుకురావడానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలని కోరారు.యూపీఐ విజయాన్ని ఒక రాజకీయ పార్టీ విజయంగా కాకుండా భారతదేశం నిర్మించిన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విజయంగా చూడాలని అన్నారు.కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రంగారెడ్డి, దశరథ రాయల్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20న ఉచిత మెగా వైద్య శిబిరం

**-ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్**

**వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**

ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈనెల 20న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్ తెలిపారు.వేంపల్లెలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆర్థో, న్యూరో, ఆప్తమాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీతో పాటు జనరల్ ఆరోగ్య సమస్యలకు ప్రముఖ వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు, సలహాలు అందించనున్నట్లు తెలిపారు.అవసరమైన వివిధ వైద్య పరీక్షలతో పాటు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. వేంపల్లె మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం అవోపా కార్యవర్గాన్ని సంప్రదించాలని సూచించారు.






# పోషకాహారంతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం

**-పోషణ మాసోత్సవంలో సీడీపీఓ వి.సునీత**

**వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**

భారత ప్రభుత్వం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు 'మన అంగన్వాడీ--మన బాధ్యత' నినాదంతో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పాములూరు అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ వి.సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లీబిడ్డల పోషణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీడీపీఓ వి.సునీత మాట్లాడుతూ సెప్టెంబరు 9 నుంచి అక్టోబరు 8 వరకు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైవిధ్యమైన పోషకాహారం, అంగన్వాడీ కేంద్రాల్లో వేడిగా వండిన భోజనం, సమాజ భాగస్వామ్యం, పోషణతో కూడిన ప్రాథమిక విద్య, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.తల్లులు, పిల్లల ఆహారంలో ధాన్యాలు, పప్పుదినుసులు, ఆకుకూరలు, కూరగాయలు, నూనెలు, పండ్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలు, ప్రీస్కూల్ పిల్లలకు ప్రభుత్వం వివిధ పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తోందన్నారు. ఈ సేవలను సక్రమంగా వినియోగించుకుని తల్లీబిడ్డల పోషణ స్థాయిని మెరుగుపరుచుకోవాలని సీడీపీఓ కోరారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సుభద్రమ్మ, మహిళా పోలీస్ స్రవంతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు, అంగన్వాడీ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శనివారం విజయవాడలో కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం

-స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, కార్యాచరణపై చర్చ

వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):

విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో శనివారం (19న) కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తెలిపారు. శుక్రవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ అత్యున్నత స్థాయి కమిటీగా ఆయన పేర్కొన్నారు. కమిటీలో చైర్మన్‌తో కలిపి 24 మంది సభ్యులు ఉంటారని తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన ఏఐసీసీ కార్యదర్శి పీవీ మోహన్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. కమిటీ సభ్యులుగా ఏఐసీసీ జాయింట్ సెక్రటరీలు గణేష్‌కుమార్ యాదవ్, డాక్టర్ పాలక్ వర్మతో పాటు వైఎస్ షర్మిలారెడ్డి, రఘువీరారెడ్డి, డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కొప్పుల రాజు, పల్లంరాజు, గిడుగు రుద్రరాజు, జేడీ శీలం, మస్తాన్‌వలి, కేవీపీ రామచంద్రరావు, డాక్టర్ చింతామోహన్, కనుమూరి బాపిరాజు, హర్షకుమార్, కిల్లి కృపారాణి, లింగంశెట్టి ఈశ్వరరావు, కమలమ్మ, సుధాకర్, ఆమంచి కృష్ణమోహన్, సిరివెళ్ల ప్రసాద్, ఉషా నాయుడు, సూర్యానాయక్, ఆర్.ఎలీజా ఉన్నారని తులసిరెడ్డి వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొనేందుకు తాను శనివారం విజయవాడకు వెళ్లనున్నట్లు తులసిరెడ్డి పేర్కొన్నారు.



# వైఎస్ అంజలి రెడ్డి వివాహ తేదీలు ఖరారు







-సెప్టెంబరు 24న నిశ్చితార్థం.. నవంబరు 25న పరిణయం..

డిసెంబరు 5న రిసెప్షన్

వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహ వేడుకలకు ముహూర్తాలు ఖరారయ్యాయి. అంజలి రెడ్డి--సోమల రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థం ఈ నెల 24న, వివాహం నవంబరు 25న, రిసెప్షన్ డిసెంబరు 5న నిర్వహించనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. వివాహానికి సంబంధించిన తొలి ఆహ్వాన పత్రికను ఇడుపులపాయలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద ఉంచి ఆయన ఆశీస్సులు తీసుకున్నట్లు షర్మిలా రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులతో పాటు కాబోయే వరుడు రఘురామ్ రెడ్డి తల్లిదండ్రులతో కలిసి ఘాట్ వద్ద ఆహ్వాన పత్రికను ఉంచినట్లు పేర్కొన్నారు. తన కుమార్తె అంజలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల వివాహం వైఎస్సార్ కుటుంబంలో మరో సంతోషకరమైన సందర్భమని షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. ఇరువురి కలయిక దైవ సంకల్పమని, వారి నూరేళ్ల జీవితానికి ఈ వివాహం శుభారంభం కావాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ ఆశీస్సులతో నాన్న ఘాట్ వేదికగా ఈ శుభవార్తను పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి దీవెనలు పిల్లల జీవితాలకు కొండంత అండగా ఉంటాయని, ఆయన చూపిన సన్మార్గం వారికి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అంజలి రెడ్డి--సోమల రఘురామ్ రెడ్డి వివాహ వేడుకలకు ఇరు కుటుంబాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. సెప్టెంబరు 24న నిశ్చితార్థం, నవంబరు 25న వివాహం, డిసెంబరు 5న రిసెప్షన్ జరగనున్న నేపథ్యంలో వైఎస్సార్ కుటుంబ అభిమానుల్లోనూ సందడి నెలకొంది.

# పోటాపోటీగా వినాయకుడి లడ్డూ వేలం

-రూ.22,001కు లడ్డూను దక్కించుకున్న ఓబుల్‌రెడ్డి,

సుధాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలోని చింతలమడుగుపల్లెలో గద్దలకొండ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్వామివారి లడ్డూ వేలంపాట హోరాహోరీగా సాగింది. లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా వేలం పాడారు. చివరికి స్వామివారి మహాప్రసాదమైన లడ్డూను రూ.22,001కు కీర్తిశేషులు శింగారెడ్డి వీరమ్మ, శింగారెడ్డి రెడ్డన్న కుమారులు ఓబుల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి కలిసి దక్కించుకున్నారు. స్వామివారి లడ్డూను దక్కించుకోవడం తమకు లభించిన ఆశీర్వాదంగా భావించిన వారు గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూను దక్కించుకున్న వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. డప్పు వాయిద్యాలు, టపాసుల మోత మధ్య లడ్డూను దక్కించుకున్న వారిని వారి ఇంటి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారి మహాప్రసాదాన్ని అందజేశారు. అనంతరం గణేశుడి నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# అడవి పందులు అడ్డురావడంతో బైక్ ప్రమాదం: వాచ్‌మెన్ మృతి

బ్రహ్మంగారిమఠం, కదిలించే వార్త సెప్టెంబర్ 18

బైక్‌ను అడవి పందులు అకస్మాత్తుగా ఢీకొట్టడంతో గురుకుల పాఠశాల వాచ్‌మెన్ తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషాద సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి... తోట్లపల్లి గ్రామానికి చెందిన ఎర్రంపల్లి బాల బ్రహ్మయ్య (36) గురుకుల పాఠశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన బైక్‌పై వెళ్తుండగా కోట్లపల్లి శివాలయం వద్ద మార్గమధ్యలో అడవి పందులు ఒక్కసారిగా రోడ్డుపైకి అడ్డు వచ్చాయి. దీంతో బైక్ నియంత్రణ తప్పి తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాల బ్రహ్మయ్యను ఆస్పత్రికి తరలించే లోపే మృతి చెందారు. కాగా, మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. బాల బ్రహ్మయ్య మృతితో తోట్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.





# క్లాస్--1 కాంట్రాక్టర్ల పన్ను వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

-ఆదాయానికి మించిన ఆస్తులపై నిబంధనల ప్రకారం దర్యాప్తు చేయాలి

కడప సెప్టెంబర్ 18 కదిలించే వార్త

జిల్లాలో ప్రభుత్వ కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న క్లాస్--1 కాంట్రాక్టర్లకు సంబంధించిన ఆదాయాలు, పన్ను చెల్లింపులు, ఆస్తుల వివరాలపై సంబంధిత ప్రభుత్వ శాఖలు సమగ్రంగా పరిశీలన చేపట్టాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి కడప జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. నరసింహులు డిమాండ్ చేశారు. కొంతమంది కాంట్రాక్టర్లు పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, వాటిపై సంబంధిత ఆదాయపు పన్ను శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, అవినీతి నిరోధక సంస్థ తదితర అధికార యంత్రాంగం నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని కోరారు. కాంట్రాక్టర్ల ఆదాయ వనరులు, ప్రభుత్వ కాంట్రాక్టుల ద్వారా పొందిన చెల్లింపులు, ప్రకటించిన ఆస్తులు, పెట్టుబడులు తదితర అంశాలను చట్టబద్ధంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు విచారణలో ఆధారాలు తేలితే, సంబంధిత చట్టాల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నరసింహులు కోరారు. అదే సమయంలో ఎవరిపై అయినా చర్యలు తీసుకునే ముందు నిష్పక్షపాత విచారణ, పత్రాల పరిశీలన, వాస్తవాల నిర్ధారణ జరగాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే కాంట్రాక్టు పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, పన్ను నిబంధనల పాటింపు ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సమాజ శ్రేయస్సు కోసమే 'డయల్ 1930' సినిమా

-హీరో అర్జున్ రెడ్డి

కడప సెప్టెంబర్ 18 కదిలించే వార్త

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, బాధితులు మోసాలకు గురికాకుండా చైతన్యం కల్పించేందుకు 'డయల్ 1930' చిత్రాన్ని నిర్మించినట్లు చిత్ర హీరో అర్జున్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల్లో సైబర్ నేరాలు కూడా అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి పోలీసులమని, లేదా తమ బంధువులు గంజాయి, డ్రగ్స్ కేసుల్లో పట్టుబడ్డారని చెప్పి భయపెట్టి, ఒక ఖాతాలో డబ్బులు జమ చేయాలని బెదిరిస్తున్నారని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకపోవడంతో పలువురు ప్రజలు మోసపోతున్నారని అన్నారు. అదేవిధంగా అమాయక యువతుల ప్రైవేట్ లేదా న్యూడ్ వీడియోలు తమ వద్ద ఉన్నాయని, వాటిని తొలగించాలంటే డబ్బులు చెల్లించాలని బెదిరిస్తూ కొందరు సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలతో బాధితులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, సంబంధిత చట్టాలు, పోలీసుల సూచనలు, ఫోరమ్‌లు, రిపోర్టులను పరిశీలించి సమాజ శ్రేయస్సు కోసం 'డయల్ 1930' సినిమాను రూపొందించినట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ చూడాలని కోరారు. ఈ చిత్రాన్ని ప్రభుత్వం కూడా పరిశీలించి, ప్రజలకు మరింత ఉపయోగపడే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. దర్శకుడు రంగనాథ్ ముత్యాల, నిర్మాత రమానీలం, హీరోయిన్ జబర్దస్త్ ఫేమ్ సత్యశ్రీ తదితర ప్రముఖుల సహకారంతో 'డయల్ 1930' చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు.




## భక్తుల కానుకలతో కళకళలాడిన బ్రహ్మంగారి మఠం హుండీలు



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 18

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో భక్తులు సమర్పించిన కానుకలు, ముడుపుల హుండీల లెక్కింపు శుక్రవారం నాడు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కడప జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ, ఇన్స్పెక్టర్ జనార్దన్ ఆధ్వర్యంలో, మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది, భక్తుల సమక్షంలో హుండీలను లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 52,24,095 నగదుతో పాటు 62 గ్రాముల 630 మిల్లీగ్రాముల బంగారం, 351 గ్రాముల వెండి కానుకలుగా వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతుల సోదరులు దత్తాత్రేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, మఠం సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పలుగురాళ్లపల్లెలో 5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభం

-వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

-ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 18

రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని పలుగురాళ్లపల్లెలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో పీఎం కుసుమ్ (ఫీడర్ లెవల్ సోలరైజేషన్) పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన 5 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులు, మేఘా సోలార్ సంస్థ ప్రతినిధులతో కలిసి ప్లాంట్ పనితీరును, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ---ఈ సోలార్ ప్లాంట్ ద్వారా రోజుకు సుమారు 30,000 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుందని వెల్లడించారు. ఈ విద్యుత్‌ను 1,250 వ్యవసాయ విద్యుత్ సర్వీసులతో పాటు 2,300 గృహ వినియోగదారులకు నిరంతరాయంగా అందించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా పునరుత్పాదక ఇంధన రంగానికి ప్రోత్సాహం లభిస్తుందని, ఈ ప్రాజెక్ట్ మైదుకూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో మరో కీలక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మేఘా సోలార్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక శోభాయాత్ర

-ప్రత్యేక ఆకర్షణగా హర్యానా అఘోరాల ప్రదర్శన

వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని గాంధీ రోడ్డులో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు వినాయక శోభాయాత్రను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శోభాయాత్రలో భక్తులను ఆకట్టుకునేలా నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హర్యానా రాష్ట్రం నుంచి రానున్న అఘోరాలతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శోభాయాత్రలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## డిగ్రీ ప్రవేశాలకు రెండో విడత అవకాశం

-18 నుంచి 21 వరకు ఫేజ్-2 అడ్మిషన్లు.. ఇంటర్ ఉత్తీర్ణులు సద్వినియోగం చేసుకోవాలి

వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):



వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి రెండో విడత (ఫేజ్-2) డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఇప్పటివరకు డిగ్రీలో ప్రవేశం పొందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 ప్రవేశాల్లో భాగంగా విద్యార్థులు రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల పరిశీలన, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులతో పాటు కెమిస్ట్రీ, మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్ తదితర కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు వెబ్ ఆప్షన్లలో వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ప్రవేశ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ఝఝూ.ఖఝూఝటంం.ఱఅ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. అడ్మిషన్‌కు సంబంధించి విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని కళాశాలలో అందిస్తామని, ఆసక్తి గల విద్యార్థులు కళాశాలను సంప్రదించి ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ సూచించారు.

## గండి ఆలయ నిత్య అన్నదానానికి రూ.1.25 లక్షల విరాళం

-ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రూ.లక్ష విరాళం

గండి సెప్టెంబరు 18 (కదిలించే వార్త):



ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్య అన్నదాన పథకానికి దాతలు విరాళాలు అందజేశారు. పులివెందుల వాస్తవ్యులు సోకే వెంకటరమణ, ఆయన ధర్మపత్ని రాధ దంపతులు పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిత్య అన్నదాన పథకానికి రూ. 1,00,000 చెక్కును అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి సి. విశ్వనాథ్, చైర్మన్ కల్లూరు వెంకటస్వామి స్వీకరించారు. అలాగే వీరన్నగట్టుపల్లి వాస్తవ్యులు పళ్ల అన్నయ్య కుమారుడు పళ్ల నారాయణస్వామి రూ. 25,116ను స్కానర్ ద్వారా అన్నదాన పథకానికి విరాళంగా అందజేశారు. విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. శాశ్వత నిత్య అన్నదాన పథకానికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం భక్తుల సేవకు మరింత తోడ్పాటునందిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు.

# ఐఐఎం ఇండోర్ బిజినెస్ క్విజ్ ఫైనల్స్‌కు ఆర్‌కే వ్యాలీ విద్యార్థులు

**-'ప్రజ్ఞ--ది బిజినెస్ క్విజ్'లో సత్తాచాటిన టీం 7**



**వేంపల్లె సెప్టెంబరు 18(కదిలించేవార్త) :**

ఐఐఎం ఇండోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి 'ప్రజ్ఞ--ది బిజినెస్ క్విజ్' పోటీల ఫైనల్స్‌కు ఆర్‌కే వ్యాలీ ఆర్‌జీయూకేటీ విద్యార్థులు అర్హత సాధించారు. అతర్వ్ రాంభూమి 2026లో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలో దేశవ్యాప్తంగా 500కుపైగా బృందాలు నమోదు చేసుకున్నాయి. ప్రాథమిక దశలో ప్రతిభ కనబరిచిన ఆర్‌కే వ్యాలీకి చెందిన టీం 7 ఫైనల్స్‌కు ఎంపికైంది.ఈ బృందంలో ఎా. శ్రీ చక్రారెడ్డి జ. శ్రీజా రెడ్డి ఉన్నారు. జాతీయస్థాయి ఆఫ్‌లైన్ ఫైనల్స్‌ను అక్టోబరు 30 నుంచి నవంబరు 1 వరకు ఐఐఎం ఇండోర్‌లో నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ కళాశాలల నుంచి ఎంపికైన బృందాలతో ఆర్‌కే వ్యాలీ విద్యార్థులు తలపడనున్నారు.విద్యార్థుల విజయం వ్యాపార పరిజ్ఞానం, సమకాలీన అంశాలపై అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యానికి నిదర్శనమని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. ఫైనల్స్‌కు ఎంపికైన విద్యార్థులను ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్ అభినందించారు. జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమన్నారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవి కుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డి. రమేష్ కైలాష్, డా. కొణప్ప, డా. భాస్కరయ్య విద్యార్థులను అభినందించారు. ఫైనల్స్‌లోనూ ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# శేష వాహనంపై శ్రీ రంగనాథ స్వామి





**పులివెందుల రూరల్ కదిలించే వార్త సెప్టెంబర్ 18**

శ్రీరంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారు శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కొలువుతీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ, నరసింహస్వామి, ఫణి శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం స్వామివారికి యధావిధిగా అభిషేకాలు ప్రత్యేక పూజలు మూలవిరాట్కు నిర్వహించారు. శేష వాహనంపై కొలువుతీరిన స్వామివారిని ఆలయ ఈవో కొట్టే రమణ, ఆలయ సిబ్బంది పురుషోత్తం, విజయ్ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు, ట్రస్టు ప్రతినిధులు తొలిసాకు సురేష్, ఆలమూరు రమేష్ తదితరులు దర్శించుకున్నారు. ఉబయదారులు, భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# విగ్రహాల ఏర్పాటుకు అధికారమే అనుమతి పత్రమా?

**-ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి**

**కడప సెప్టెంబర్ 18 కదిలించే వార్త**



నగరంలోని ప్రధాన కూడళ్లలో విగ్రహాల ఏర్పాటుకు నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అధికారంలో ఉన్నవారు తమకు నచ్చిన విధంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతు బజార్ కూడలిలో స్వతంత్ర సమరయోధుడు, దానకర్ణుడు బుడ్డ వెంగల్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించినప్పటికీ, అది అమలుకు నోచుకోలేదన్నారు. బుడ్డ వెంగల్ రెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాల ఏర్పాటుకు ఏళ్లుగా వినతులు, పోరాటాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నగరంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన విగ్రహాలకు అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించిన ఆయన, త్వరలో ఆర్టీఐ ద్వారా పూర్తి వివరాలను సేకరించి ప్రజల ముందుంచుతామని తెలిపారు. అనుమతులు లేని విగ్రహాలపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు మడగలం ప్రసాద్, తస్లీమ్ పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక విగ్రహ నిమజ్జనం



**కడప సెప్టెంబర్ 18 కదిలించే వార్త**

కడప నగరం చలమారెడ్డిపల్లెలో భారతీయ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక స్వామి విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఐదు రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించడంతో పాటు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగిన పూజా కార్యక్రమాల్లో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చివరి రోజు వినాయక స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల సమక్షంలో నిమజ్జనానికి తరలించారు. భక్తులు భజనలు, జైకారాలతో ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన ప్రసాద కార్యక్రమంలో భారతీయ హిందూ ఐక్యవేదిక అధ్యక్షులు కల్లూరు విజయానంద రెడ్డి పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జి. వెంకట్ రాయుడు, కృష, అంగడి బాలాజీ శివతో పార్టీ పలువురు వినాయక స్వామి భక్తులు పాల్గొన్నారు. వినాయక స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆఖరించారు. ఐదు రోజులపాటు నిర్వహించిన పూజా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సహకరించిన భక్తులకు విరువాకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంత నిలయంలో 60 మంది వృద్ధులకు అన్నప్రసాద సేవ

**-ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి తెలంగాణ ఇన్చార్జి ఎండి సాదిక్ వల్లి**

**కడప/బిజినాపల్లి సెప్టెంబర్ 18**



సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బిజినాపల్లి మండలంలోని ప్రశాంత నిలయం సిస్టర్స్ చారిటీలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సంస్థ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయకుమార్ ఆదేశాల మేరకు, తెలంగాణ ఇన్‌చార్జి ఎండి. సాదిక్ అలీ సూచనలతో, నంద్యాల టౌన్ చైర్మన్ ఎం. రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రయం పొందుతున్న సుమారు 60 మంది వయోవృద్ధులు, సిబ్బంది, సిస్టర్స్‌కు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా వృద్ధుల సంరక్షణలో సేవలందిస్తున్న ట్రీసా సిస్టర్‌ను శాలువాతో సన్మానించారు. ఎండి. సాదిక్ అలీ మాట్లాడుతూ వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, మానవ సేవే నిజమైన మానవత్వానికి నిదర్శనమని అన్నారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ టౌన్ చైర్మన్ ఎం. లక్ష్మీకాంత్, వైస్ చైర్మన్ వి. గిరిప్రసాద్, నంద్యాల టౌన్ చైర్మన్ ఎం. రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

**-హెల్మెట్ ధరించాలి.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్ఐ తిరుపాల్ నాయక్**

**వేంపల్లె, సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి ధ్రువపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని వేంపల్లె ఎస్ఐ తిరుపాల్ నాయక్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. వాహనదారులు ప్రయాణించే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఎస్ఐ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ కోరారు. ఈ వాహన తనిఖీల్లో పోలీసు సిబ్బంది శ్రీనాథ్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల వద్ద పోలీసుల పరిశీలన

**-ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలి: ఎస్ఐ తిరుపాల్ నాయక్**

**వేంపల్లె సెప్టెంబరు 18 (కదిలించే వార్త):**



గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా వేంపల్లె ఎస్ఐ తిరుపాల్ నాయక్ శుక్రవారం పట్టణంలోని గణేష్ మండపాలను పరిశీలించారు. మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ కనెక్షన్లు తదితర అంశాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ సూచించారు. నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరిస్తూ నిబంధనలు పాటించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలు, రోడ్డు రాకపోకలు, ఇతర భద్రతా అంశాల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేందుకు పోలీసులు అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నారని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ కోరారు.

## భక్తులు, జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టండి. కమిషనర్ ఎం. జయకృష్ణ

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 సెప్టెంబర్**



తిరుపతి రూరల్ లో నగరంలో భక్తులు, జనాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, తీర్థకట్ట వీధి, గరుడసేవకు వచ్చే వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తీర్థకట్ట వీధి, గాంధీ రోడ్డు లలో దుకాణల ముందు చెత్త ఎక్కువగా ఉండడం పట్ల సిబ్బందిని మందలించి, వెంటనే శుభ్రం చేయించాలని తెలిపారు. రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో భక్తులు, ప్రజలు ఎక్కువగా ఉంటారని అక్కడ పారిశుద్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల్లో భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం జూపార్క్ మార్గంలో ఉన్న కళ్యాణి వాటర్ ఫిల్టర్ హౌస్ ను పరిశీలించారు. కళ్యాణి డ్యామ్ నుండి వచ్చే నీటిని శుభ్రపరిచే విధానాన్ని తెలుసుకున్నారు. ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించాలని తెలిపారు. పరిసరాలను పరిశూభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, తదితరులు ఉన్నారు.

# సెల్ టవర్ బ్యాటరీల చోరీ ముఠా అరెస్ట్.. రూ.3.75 లక్షలు స్వాధీనం

**-ప్రత్తిపాడు పోలీసుల ఆపరేషన్.. బ్యాటరీ దొంగల అరెస్ట్**
**-బెట్టింగ్, జూదాలకు బానిసలై బ్యాటరీల చోరీ**
**-వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఏబీజీ తిలక్**
**-చోరీ కేసును ఛేదించిన సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మికాంతం, శ్రీ హరిబాబులను అభినందించిన ఉన్నతాధికారులు**

**ప్రత్తిపాడు, సెప్టెంబర్ 18 (కదిలించే వార్త) :**

ప్రత్తిపాడు, అన్నవరం, కిర్లంపూడి, గండేపల్లి, పిఠాపురం, తొండంగి, తుని, అనపర్తి తదితర ప్రాంతాల్లో సెల్‌టవర్ బ్యాటరీలను చోరీ చేస్తున్న ముఠాను ప్రత్తిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ పర్యవేక్షణలో, ప్రత్తిపాడు సీఐ బి. సూర్య అప్పారావు సూచనల మేరకు ఎస్ఐ లక్ష్మీకాంతం సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ఎయిర్‌టెల్ టెక్నీషియన్ అమలకంటి సూరిబాబు, తుని మార్కండేయపేటకు చెందిన ఎయిర్‌టెల్ టెక్నీషియన్ చందం కనకదుర్గ పార్థసారథి, తుని గవరపేటకు చెందిన ఏటీసీ టెక్నీషియన్ అల్లవరపు వెంకటేశులు ఉన్నారు. వీరి వద్ద నుంచి బ్యాటరీలను కొనుగోలు చేసి విక్రయిస్తున్న తుని పట్టణానికి చెందిన పులి రామకృష్ణారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 67 బ్యాటరీలు, రూ.3.75 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ ఏబీజీ తిలక్ మాట్లాడుతూ.. చోరీకి గురైన సెల్‌టవర్ బ్యాటరీల కేసులో నలుగురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. నిందితులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసినట్లు చెప్పారు. క్రికెట్ బెట్టింగ్, జూదాలకు, చెడు వ్యసనాలకు బానిసలైన నిందితులు తాము పనిచేస్తున్న సంస్థల్లోనే బ్యాటరీల చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని డీఎస్పీ తిలక్ హెచ్చరించారు. సెల్‌టవర్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు



కనిపించినా, బ్యాటరీల చోరీలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సెల్‌టవర్ బ్యాటరీల చోరీ కేసును ఛేదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ బి.సూర్య అప్పారావు, ఎస్సైలు లక్ష్మీకాంతం, శ్రీహరి బాబులను కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు. పోలీసు బృందం సభ్యులకు నగదు రివార్డును డీఎస్పీ ఏబీజీ తిలక్ చేతుల మీదుగా అందించారు.

# వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య





**-స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి**
**-మాజీ మంత్రి తోట నరసింహం**

**కిర్లంపూడి,సెప్టెంబర్ 18 (కదిలించే వార్త) :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట నరసింహం విమర్శించారు. కిర్లంపూడి మండల కేంద్రంలోని శ్రీ తోట గోపాలకృష్ణ కల్యాణ మండపంలో శుక్రవారం 'వెన్నుపోటు ప్రభుత్వం.. వెన్నుపోటు పాలనపై పోరు' కార్యక్రమం నిర్వహించారు. తొలుత మాజీ మంత్రి ముద్రగడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెనగంటి రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తోట నరసింహం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ అధికారం కోసం కూటమితో జతకట్టి, అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారం చేపట్టిన అనంతరం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు ఎరువులు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారని తోట నరసింహం విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఛాలెంజ్‌గా తీసుకుని పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు ఒమ్మి రఘురాం, కాకినాడ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రామకుర్తి చంద్రమూర్తి, వైసీపీ నాయకులు తోట బాబ్జి, తోట అయ్యన్న, వేగి రామకృష్ణ, పాముల చంటిబాబు , అంబటి చిన్నా, పెంటకోట నాగబాబు,పాఠంశెట్టి కృష్ణమూర్తి, అడబాల సుబ్బారాయుడు, పలికెల గంగరాజు, అడబాల సుబ్బారాయుడు, తోట వేణు, ఓలేటి రాజు, దాడి రాజా, అరుబోలు వాసు, రామకుర్తి మూర్తి, చలగళ్ల దొరబాబు, రావుల గణేష్, మక్కా లక్ష్మీపార్వతి, మద్రా చిట్టిబాబు, ఆడారి మహేష్, కర్రి వెంకటరమణ, పెద్దిరెడ్డి లక్ష్మణ్, శెట్టి సోమరాజు, ఆడారి సుధాకర్‌తో పాటు అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**-59వ ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 59వ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమకు ఎదురవుతున్న స్థానిక, మౌలిక వసతులు, రెవెన్యూ, పింఛన్లు, రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అర్జీలను సమర్పించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వయంగా పరిశీలించి, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావడానికి ప్రజా దర్బార్ ఒక వేదికగా ఉపయోగపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# థ్యాంక్యూ ఎమ్మెల్యే దగ్గుపాటి సార్

**-పారిశుధ్య కార్మికుల పండగ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**-ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన సీఐటీయూ మున్సిపల్ కార్మికులు**

**-30మంది కార్మిక కుటుంబాలకు కాంట్రాక్ట్ ఉద్యోగాలు**

**-అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని సత్కరించిన కార్మికులు**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**




గత 3సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటం ఫలించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో నగరపాలక సంస్థలో 30మంది కార్మికులకు ఉద్యోగాలు లభించాయి. ఈ నేపథ్యంలో అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. గత కొన్ని నెలలుగా మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం, వారి కుటుంబాల భద్రత కోసం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు, పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో కార్మికుల ప్రధాన డిమాండ్లపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపారు. ఇటీవల చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో 12మందికి పదవీ విరమణ చెందిన కుటుంబాల్లో 18మంది కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించారు. దీనిపై సీఐటీయూ మున్సిపల్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ 30 నుండి 40 ఏళ్ల పాటు మున్సిపల్ కార్మికులుగా సేవలందించి, పదవీ విరమణ చేసిన తర్వాత ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడుతున్న కుటుంబాలను కాపాడాలని, అలాగే విధి నిర్వహణలో ఉంటూ మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని చాలా కాలంగా పోరాటం చేస్తున్నామన్నారు. దీనిపై స్పందించినందుకు ఎమ్మెల్యే, ప్రత్యేక అధికారి, కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం కాంట్రాక్టు ప్రాతిపదికన నియమితులైన కార్మికులను భవిష్యత్తులో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అలాగే, అనంతపురం నగర జనాభా, విస్తీర్ణానికి అనుగుణంగా పని భారాన్ని తగ్గించేందుకు, నగరంలో పనికి తగిన విధంగా అదనపు మున్సిపల్ కార్మికులను నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు, కార్మికులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత





**-అనంతపురం అర్బన్‌లో మైనారిటీల కోసం ప్రత్యేక డిగ్రీ, ఇంటర్ కళాశాలలు ఏర్పాటు చేయాలి**

**-మైనారిటీల సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి మైనారిటీ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ అధ్యక్షతన కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతంగా ఉందని, జిల్లాలో మూడు లక్షలకు పైగా మైనారిటీ జనాభా ఉందన్నారు. మైనారిటీ వర్గాల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కళాశాల, ఒక ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేయాలని మైనారిటీల సంక్షేమ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విద్య ద్వారా మైనారిటీ యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన మసీదులు, చర్చిలకు సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్లు అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మైనారిటీ వర్గాలకు అందాల్సిన రుణాలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనంతపురం జిల్లాలో మైనారిటీల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ పర్యటించడం ఇదే తొలిసారి అని మైనారిటీ సోదరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రెండు రోజుల పర్యటనలో జిల్లాలోని మైనారిటీలకు సంబంధించిన అనేక సమస్యలను కమిటీ గుర్తించడం అభినందనీయమన్నారు. మైనారిటీల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధిలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డుల ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో

**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**



స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఉద్యోగుల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు అనంతపురం జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డుల ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ కి స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఉద్యోగులు ప్రధాన సమస్యలపై వినత పత్రం మరియు సెప్టెంబర్ 24 తర్వాత ప్రత్యక్ష కార్యచరణకు సంబంధించినటువంటి నోటీస్ ని కూడా అందించడం జరిగింది. స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డ్ ఉద్యోగుల ప్రధాన సమస్యలు: 1. ఆటోమెటిక్ అడ్వాన్స్ స్కీమ్ తక్షణమే అమలు చేయాలి. 2. రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. 3. ఇప్పటివరకు ప్రమోషన్ ఛానల్ లేని క్యాటగిరీలకు తక్షణమే ప్రమోషన్ చానల్స్ కల్పించాలి 4. స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డు ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ ఖజూస్త్రతీఖస్ఞఅశీఅ చేయాలి. 5. మరణించిన ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు మరియు వారికి రావాల్సిన లబ్ధి మూడు నెలల్లోగా అందజేయాలి మరియు వారి మరణాలకు కారణమైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి. 6. పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ పరిధిలోని ఆరు విభాగాల స్వర్ణ వార్డు ఉద్యోగులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలి. 7. పండగలు ఆదివారాలు సెలవుల రోజుల్లో బలవంతపు విధులనుండి విముక్తి కల్పించాలి. సమయపాలన లేని వీడియో మరియు టెలి కాన్ఫరెన్సును రద్దు చేయాలి 8. ప్రతి ఉద్యోగికి కనీస మూల వేతనం రూపాయలు 30,000 తగ్గకుండా ప్రమోషన్ ఛానల్ కల్పించాలి. 9. రేషనలైజేషన్ ప్రక్రియను రద్దుచేసి సచివాలయంలో అవసరం మేరకు ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలని. ఈ సమస్యలన్నీ ఈ నెల 23వ తారీకు గౌరవ స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు శాఖ మంత్రివర్యులు చర్చల అనంతరం సానుకూలంగా నిర్ణయాలు రాకపోతే 24 వ తారీకు నుండి ప్రత్యక్ష కార్యాచరణ లో భాగంగా సెప్టెంబర్ 25 అన్ని జిల్లాల చలో కలెక్టరేట్, సెప్టెంబర్ 27 లక్ష మందితో చలో విజయవాడ కార్యక్రమాలకు సన్నద్ధమవుతున్నారని జిల్లా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డి సుధాకర్, లక్ష్మీనారాయణ, , మల్లికార్జున, వరప్రసాద్, వీరనారప్ప, చిన్నూరప్ప ముత్యాలప్ప, సిరాల చంద్ర,ఆదినారాయణ శివ శంకరయ్య, ,రామకృష్ణ కిషోర్, యాగంటయ్య, కృష్ణయ్య , మారుతి ప్రసాద్,ధనుంజయ , లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలో మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

**-18 ప్రముఖ కంపెనీల భాగస్వామ్యం**

**-150 మందికి పైగా నిరుద్యోగుల హాజరు**

**జగ్గంపేట,సెప్టెంబర్ 18 (కదిలించే వార్త) :**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏపీఎస్ ఎస్ డి సి ) ఆధ్వర్యంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోపికృష్ణ పర్యవేక్షణలో జగ్గంపేటలో నిర్వహించిన జాబ్ మేళా - 2026 ను కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ ప్రారంభించారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, బిసైడ్ పోలవరం కెనాల్, గోకవరం రోడ్, జగ్గంపేట వేదికగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు 150 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. ఈ మెగా జాబ్ మేళాలో 18 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. టాటా క్యాపిటల్, ఐసిఐసిఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, విప్రో, ఫాక్స్ కాన్, రాయల్ ఎన్ ఫీల్డ్, కియా, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి దిగ్గజ సంస్థలు వందలాది ఉద్యోగావకాశాలను యువత ముందుంచాయి. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ యువతలో ఆత్మవిశ్వాసం నింపారు. తమ స్కిల్ కు తగ్గ ఉద్యోగం రాకపోయినా అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగంలో చేరి మీలోని టాలెంట్ ను బయటికి తీసుకురావాలని, అంచెలంచెలుగా ఎదగాలని సూచించారు. ఇప్పుడు సంపాదించే అనుభవం, సీనియారిటీ రేపు రాబోయే పెద్ద ఉద్యోగాల్లో కీలకంగా మారుతుందని తెలిపారు. ఉద్యోగం కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలు, కలలు నిజం చేసే సాధనమని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, జాబ్ మేళాల ద్వారా ప్రతి ఇంట్లో ఉద్యోగం అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జగ్గంపేట సొసైటీ ఛైర్మన్ బుర్రి సత్తిబాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు, ప్రిన్సిపాల్ కె చెన్నారావు, ఎండిఓ చంద్రశేఖర్, జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడిలో ప్రధాన డ్రైనేజీని పరిశీలించిన జ్యోతుల నవీన్




**కిర్లంపూడి,సెప్టెంబర్ 18 (కదిలించే వార్త) :**

కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ విస్తృత పర్యటన చేశారు. గ్రామంలో నేషనల్ హైవే నుండి ఎస్సీ కాలనీ మీదుగా ఎర్ర చెరువుకు వెళ్లే ప్రధాన డ్రైన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైన్ పూడికత, నీటి ప్రవాహానికి ఉన్న అవరోధాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం ఇటీవల మెడకు సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ కార్యకర్త గురజాపు సత్తిబాబును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అదేవిధంగా పాము కాటుకు గురైన మరో టీడీపీ కార్యకర్త సోము పెద్దకాపును పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుంచే తాతాజీ, పాఠం శెట్టి రవి, పాఠం శెట్టి నాగేశ్వరరావు ( మీసాలు) పాఠం శెట్టి కొండరాజులు, కుంచే శ్రీనివాస్,మురర సత్తిబాబు, బాలుకల చిన్నోడు, పాఠం శెట్టి తమ్మారావు, బాలిన వెంకటేశ్వరరావు, మంచెం బాబ్జి, పాఠం శెట్టి రాంబాబు, సోము పుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి కొత్తూరు వీధిలో బాలగణపతి మండపం వద్ద ముగ్గుల పోటీలు





**గండేపల్లి సెప్టెంబర్18 (కదిలించే వార్త)**

మల్లేపల్లి గ్రామంలో కొత్తూరు వీధిలో వెలసిన బాలగణపతి మండపం గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఈ గణపతి నవరాత్రులలో భాగంగా శుక్రవారం గణేశుని మండపం వద్ద ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని,రంగవల్లులు సుందరంగా అలంకరించారు. గణపతి రూపాలతో తీర్చిదిద్దిన రంగవల్లులు ముగ్గుల పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముగ్గుల పోటీలతో మండప ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోంది. చిన్నారులు వేసిన రంగురంగుల రంగవల్లుల చూపరులను ఆకట్టుకొన్నాయి. బాలగణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు బహుమతులు సైతం కమిటీ వారు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలగణపతి కమిటీ సభ్యులు, మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలో డ్రోన్లతో నిఘా

**-అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు**

**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

అనంతపురం నగరంలో కొనసాగుతున్న గణేష్ నిమజ్జన శోభాయాత్ర వేళ అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. శోభాయాత్ర ప్రశాంతంగా సాగేందుకు, భక్తులకు మరియు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా లిజిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ లి ఆదేశాల మేరకు పోలీసులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. దదులో భాగంగా శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలు, రద్దీ కూడళ్లపై డ్రోన్ కెమెరాల ద్వారా ముమ్మర నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్లతో కంట్రోల్ రూమ్ నిఘా:లి నగరంలోని సున్నిత ప్రాంతాలు, ప్రధాన కూడళ్లపై డ్రోన్లను ఎగురవేస్తూ కంట్రోల్ రూమ్ నుంచి క్షణక్షణం పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ : డ్రోన్ దృశ్యాల ఆధారంగా రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే అక్కడ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. శాంతిభద్రతల రక్షణ:లి అనుమానాస్పద వ్యక్తులు లేదా అవాంఛనీయ చర్యలకు పాల్పడే వారిపై డ్రోన్ల ద్వారా ప్రత్యేక కన్ను ఉంచినట్లు అధికారులు తెలిపారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## నగరంలో కొనసాగుతోన్న గణేష్ శోభాయాత్రను శుక్రవారం అర్ధరాత్రి పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

స్థానిక సప్తగిరి సర్కిల్ , టవర్ క్లాక్, తదితర ముఖ్య కూడళ్లలో పరిస్థితులను సమీక్షించారు అపశృతులు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గణేష్ శోభాయాత్ర కొనసాగేలా పటిష్ట చర్యలు చేపట్టేలా ఆదేశాలు శోభాయాత్ర, నిమజ్జన ఘట్టాలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలని విజ్ఞప్తి చేసిన జిల్లా ఎస్పీ

## అనంతపురం నగరంలో వినాయక ఊరేగింపులను ఈ సర్వేలెన్స్ సెంటర్ నుండీ పర్యవేక్షించిన ఎస్పీ



**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా బందోబస్తు సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆదేశాలు అనంతపురం జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వినాయక ప్రతిమల ఊరేగింపు, నిమజ్జనం ప్రక్రియలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈసర్వేలెన్స్ సెంటర్ నుండే పర్యవేక్షించారు. ఈసర్వేలెన్స్ కు అనుసంధానం చేసిన సి.సి కెమేరాల లైవ్ దృశ్యాల ఆధారంగా వీక్షిస్తూ ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఊరేగింపులు సవ్యంగా సాగేలా ఎప్పటికప్పుడు బందోబస్తు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఉరేగింపులు ముగిశాక నిమజ్జనం ప్రాంతానికి వెళ్లే వాహనాలను క్రమపద్ధతిలో వెళ్లేలా సూచించారు. నిమజ్జనం కార్యక్రమం సజావుగా నిర్వహించేలా అప్రమత్తం చేశారు.

## నిమజ్జన ప్రదేశాల్లో పర్యటించి పరిస్థితులు, బందోబస్తును సమీక్షించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్

-పంపనూరు ఎచీూా కెనాల్ సహా ప్రధాన ప్రాంతాల సందర్శన

- రాచానపల్లి చెక్ డ్యామ్, ఫ్లై ఓవర్ వద్ద బందోబస్తు పరిశీలన

-భక్తులకు ప్రమాదాలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలులి







**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

అనంతపురంలో గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ వివిధ నిమజ్జన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ల్లా ఎస్పీ ప్రత్యేకంగా పర్యటించిన ప్రాంతాలులి :ంపనూరు ఎచీూా కెనాల్లి (ఆత్మకూరు మండలం): నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున కెనాల్ వద్ద భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలను పర్యవేక్షించారు. రాచానపల్లి అక్కమ్మ గార్ల గుడి చెక్ డ్యామ్లి (అనంతపురం రూరల్): భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని లైటింగ్, ఫెన్సింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. -రాచానపల్లి న్యూ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్లి (అనంతపురం రూరల్): ప్రతిమల ఊరేగింపు వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... నిమజ్జన ఘట్టం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతం అయ్యేలా పోలీసులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. భక్తులందరూ పోలీసులకు సహకరించి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వినాయక నిమజ్జనంలో విషాదం.. చిన్నారి మృతి పట్ల మంత్రి సత్యకుమార్ యాదవ్ దిగ్భ్రాంతి









-చిన్నారి కుటుంబానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా పరామర్శ...

-వినాయక నిమజ్జన ఊరేగింపులో విషాదం క్షతగాత్రులను పరామర్శించిన హరీష్ బాబు

-కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

-చిన్నారి కుటుంబానికి అండగా నిలుస్తాం.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం

-భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత.. ప్రమాదాల పునరావృతికి తావివ్వొద్దు ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి... హరీష్ బాబు.....

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 18:--**

ధర్మవరం పట్టణంలోని శివనగర్ బ్రహ్మంగారి గుడి వద్ద శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జన ఊరేగింపులో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నిమజ్జనానికి వెళ్తున్న భక్తులపైకి ఓ ట్రాక్టర్ దూసుకెళ్లడంతో ఏడుగురు గాయపడగా, ఈ ఘటనలో తొమ్మిదేళ్ల చిన్నారి వర్షిత మృతి చెందింది. ఈ విషాద ఘటన సమాచారం అందుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వెంటనే ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య చికిత్సపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకుని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి వర్షిత పార్థివదేహాన్ని సందర్శించి హరీష్ బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధలో తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారితో ఫోన్‌లో చిన్నారి కుటుంబ సభ్యులను మాట్లాడించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడి ఈ దుర్ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలు ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి వెంట ఉంటుందని, తాము కూడా వారికి అండగా నిలుస్తామని ధైర్యం చెప్పారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హరీష్ బాబు తెలిపారు. ఇలాంటి దురదృష్టకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు, సంబంధిత అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ ప్రమాదానికి కారణమైన వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను హరీష్ బాబు కోరారు. బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటు లేకుండా చూస్తామని హరీష్ బాబు తెలిపారు. మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# దొంగ దీక్షలు, ధర్నాలను ప్రజలు నమ్మరు















-వైసీపీ నాయకుల దీక్షలపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన

-వేపకుంటలో రూ.1.25కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

-అధికారంలో ఉండగా పని చేయకుండా ఇప్పుడు దీక్షలు చేస్తారా..?

-పేరూరు కాలువ పనులు ఎలా జరుగుతున్నాయో చూడాలన్న సునీత

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

అధికారంలో ఉండగా పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పరిటాల రవీంద్ర కాలువ పనులు చేయకుండా ఇప్పుడు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం వేపకుంట గ్రామంలో రూ. 1.25 కోట్ల అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 50లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను, 35 లక్షల ఆర్.డి.ఎస్.ఏ, ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. అలాగే 40లక్షల జల జీవన మిషన్ నిధులతో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా త్రాగునీటి సరఫరా చేయు పథకాన్ని కూడా ప్రారంభించారు. ఒకే గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వేపకుంట గ్రామం అంటే పరిటాల రవీంద్రతో పాటు ఆయన తండ్రి శ్రీరాములుకు కూడా చాలా ఇష్టమన్నారు. మాకు ఎంతో మంది కుటుంబసభ్యుల్లాంటి వారు ఇక్కడ ఉన్నారన్నారు. గ్రామంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఈ పనులకు శంకుస్థాపన చేసినప్పుడు ఇవి ఎప్పటికి పూర్తి చేస్తారని కొందరు మాట్లాడారని.. కానీ 3నెలల్లోనే చేసి చూపించామన్నారు. పంచాయతీ భవనం, నీటి సమస్య తీరిందన్నారు. ప్రస్తుతం కొత్త పింఛన్లు కావాలని చాలా మంది దరఖాస్తు చేసుకున్నారని.. అర్హత ఉన్న వారికి కచ్చితంగా పార్టీలకతీతంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరుల పింఛన్లు తొలగించారన్నారు. పేరూరు డ్యాంకు నీరు ఇచ్చేందుకు తాము కాలువ కోసం భూములు అడిగితే రైతులు ఉదారంగా ముందుకొచ్చారన్నారు. పార్టీ మారిన తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు కనీసం భూపరిహారం కూడా ఇవ్వలేదన్నారు. వారు ఆ రోజే ఈ పనులు పూర్తి చేసి ఉంటే.. పేరూరుకు నీరు వచ్చి ఉండేదన్నారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయని.. దీనిపై విమర్శలు చేస్తున్న వారు కాలువ మీదకు వెళ్లి చూడాలన్నారు. కళ్లు ఉండి కూడా చూడలేని వారు మేము ఏమీ చేయలేదని.. ఇప్పుడు నీరు ఇవ్వాలంటూ దీక్షలు చేస్తున్నారని.. వారికి అంత చిత్తశుద్ధి ఉంటే గత ఐదేళ్లలో ఈ పనులు ఎందురు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇక్కడ భూములిచ్చిన రైతులకు పరిహారం కచ్చితంగా అందిస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ విషయాన్ని స్వయంగా చెప్పారన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ కూడా పూర్తి చేస్తామన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు గ్రామంలో 9ఎకరాల భూమి కొనుగోలు చేసి పట్టాలిచ్చామన్నారు. అయితే కొందరు ఇళ్లు కట్టుకోకపోవడం వలన ఆ తర్వాత వచ్చిన వైసీపీ వారు భూమిని ఆక్రమించారన్నారు. దీనిపై కోర్టుకు కూడా వెళ్లినట్టు చెప్పారు. తహసీల్దార్ వెంటనే చొరవ తీసుకుని ఇక్కడ పేదలకు పట్టాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు భజన మందిరం కావాలని గ్రామస్తులు అడిగారని త్వరలో వాటిని మంజూరు చేయిస్తామని, ముఖ్యంగా ప్రజలకు ఎవరు మంచి చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాలని.. మాటలు చెప్పే నాయకులకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

# సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు







-విజన్‌తో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు .

-10, 11 వార్డుల్లో పర్యటించిన మంత్రి సవిత

-రూ.20 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం ..

**పెనుకొండ, కదిలించే వార్త,సెప్టెంబర్, 18:**

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి, సవితమ్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో మంత్రి సవితమ్మ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను స్వయంగా విని, స్థానికంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ వార్డుల్లోని పలు చిన్నచిన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

-రూ20 .కోట్లతో అభివృద్ధి పనులు

పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే 10, 11వ వార్డుల్లో సుమారు రూ.40 లక్షల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం మరో రూ.60 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మొత్తంగా మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం గ్రామ కంఠంలో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి పొజిషన్ పత్రాలను లబ్ధిదారులుకు నేరుగా వారి ఇంటి దగ్గరే మంత్రి సవిత అందజేశారు

- సాగునీటిపై జగన్ వ్యాఖ్యలకు మంత్రి సవిత ఫైర్

ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యలను మంత్రి సవిత తీవ్రంగా తప్పుబట్టారు. సాగునీటి గురించి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ప్రాంతానికి నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. వర్షాభావం, ఎల్‌నినో వంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి, రైతులకు నీటి కొరత లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని



చెప్పారు.పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల, వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభించామన్నారు. అదేవిధంగా హంద్రీ-–నీవా పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

-శ్రీరాములయ్య కాలనీలో నాగులకట్ట అభివృద్ధికి రూ.లక్ష

పెనుకొండలోని శ్రీరాములయ్య కాలనీలో నాగులకట్ట అభివృద్ధి కోసం మంత్రి సవిత తన సొంత నిధుల నుంచి రూ.లక్ష కేటాయించారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, పెనుకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి సవిత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ కార్యదర్శి శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన విజయవంతం





**-పుట్టపర్తి మోడల్ స్కూల్, కేజీబీవీలలో విద్యా ప్రమాణాలను పరిశీలించిన కేంద్ర కార్యదర్శి**
**-ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన, మౌలిక వసతులపై కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంతృప్తి**

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్,18:**

కేంద్ర ప్రభుత్వ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత శాఖ (Ministry of Education, Govt. of India) కార్యదర్శి టి.కె. అనీల్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండల పర్యటన కార్యక్రమం శుక్రవారం అత్యంత విజయవంతంగా ముగిసింది. జిల్లాలో విద్యాశాఖ అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలు, డిజిటల్ బోధనా పద్ధతులు, మౌలిక వసతుల కల్పనను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఈ ఉన్నత స్థాయి పర్యటన నిర్వహించబడింది. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు సమీపంలో ఉండి పాఠశాలల ప్రగతిని, విద్యార్థుల సమగ్ర వికాసానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. పుట్టపర్తి మండలం జాగరాజుపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్ (ఆప్రామీా), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV) మరియు శివాలయం వీధిలోని మోడల్ ప్రైమరీ స్కూళ్లను కార్యదర్శి సందర్శించారు. పాఠశాలలకు విచ్చేసిన ఆయనకు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల ప్రొఫైల్, విద్యార్థుల నమోదు వివరాలను పరిశీలించిన అనంతరం గ్రంథాలయం, ఫిజిక్స్, బయాలజీ మరియు ఆధునిక ాజువీ ల్యాబ్‌లను తనిఖీ చేశారు.కేంద్ర ప్రభుత్వ PM-SHRI పథకం కింద పాఠశాలలో సమకూరిన ఆధునిక మౌలిక వసతులు, అభివృద్ధి పనుల వివరాలను 'ట్రాన్స్‌ఫార్మేషన్ గ్యాలరీ' ద్వారా ప్రదర్శించగా పరిశీలించారు.°జిటల్ విద్య బోధనను పరిశీలిస్తూ 'క్లికర్ ఆధారిత మూల్యాంకనం'ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులతో సంభాషించి, వారి విషయావగాహనను, అభ్యాస సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు.విద్యార్థులకు స్వయం ఉపాధి, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే వృత్తి విద్య / స్కిల్ ల్యాబ్, క్రీడా ప్రాంగణాలను పర్యవేక్షించారు.పర్యావరణ పరిరక్షణ మరియు జల సంరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన వర్షపు నీటి నిల్వ వ్యవస్థ (Rainwater Harvesting System), కిచెన్ గార్డెన్‌లను పరిశీలించి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కేజీబీవీలో బాలికలకు అందుతున్న డిజిటల్ అసెస్మెంట్లు, పి.ఎ.ఎల్ (Personalized Adaptive Learning - PAL) ల్యాబ్‌ల పనితీరును పర్యవేక్షించారు. విద్యార్థినుల మానసిక వికాసం, ఏకాగ్రతను పెంచే 'బ్రెయిటర్ మైండ్స్' డెమో ప్రదర్శనను వీక్షించి, బాలికల ప్రతిభను అభినందించారు.ఆరోగ్య సంరక్షణలో భాగంగా హెల్త్ వర్కర్ సేవలు, శుభ్రమైన వాతావరణంలో వండి వారుస్తున్న మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు.బాలికల ఆత్మరక్షణ, శారీరక దృఢత్వం కోసం శిక్షణ ఇస్తున్న ఆత్మరక్షణ విద్యల (Self Defense) విన్యాసాలు, యోగా మరియు విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవీంద్రనాథ్ రెడ్డి, అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్ష దేవానందరెడ్డి, అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్,కె. శ్యాముల్ , ఆర్జేడీ, కడప,జి.క్రిస్టప్ప, జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీ సత్యసాయి జిల్లా మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది. శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ప్రమాణాలు, డిజిటల్ విద్య అమలు, మౌలిక వసతుల పట్ల కేంద్ర కార్యదర్శి టి.కె. అనీల్ కుమార్ తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు.

## యువతకు బంగారు పునాదులు వేస్తున్నాం





**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**-మాది జెన్ జీ పక్షపాతి ప్రభుత్వం**
**-2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం**
**-ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**
**-ఈ ఏడాది 10,060కు పైగా పోస్టుల భర్తీకి నిర్ణయం**
**-పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగానే ఉద్యోగాల కల్పన**
**-యువత కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు**
**-నిరుద్యోగులను మోసగించిన జగన్**
**-యువత లక్ష్యాలను సాధించాలి : మంత్రి సవిత**
**-పెనుకొండలో ఘనంగా 'యువత భవితకు భరోసా'**

**పెనుకొండ, కదిలించే వార్త,సెప్టెంబర్,18:**

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను జగన్ మోసగిస్తే, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ రాష్ట్ర యువతకు బంగారు పునాదులు వేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తమది జెన్ జీ ప్రభుత్వమని, చదువుకున్న యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను ఏర్పాటు చేసి, అందులో నిరుద్యోగ యువతకు అవసరమయ్యే ఉద్యోగావకాశాలు, స్కిల్ పెంచుకునే వివరాలు పొందుపర్చామన్నారు. యువశక్తితో 2047 నాటికి ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని ధీమా వ్యక్తంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువత భవితకు భరోసా కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చదువులు పూర్తికాగానే యువతకు ఉద్యోగాలు లభించేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. కేవలం రెండేళ్ల కాలంలో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకొంటున్నారని మంత్రి సవిత తెలిపారు.

**-ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**

యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని మంత్రి సవిత తెలిపారు. ఈ ఏడాది 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్ ను మంత్రి లోకేశ్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిలో భాగంగా ఇటీవల ఏపీపీఎస్సీ ద్వారా 892 ఉద్యోగాలు, పోలీస్ డిపార్ట్ మెంట్ లో 2,050 పోస్టులు, అగ్నిమాక డిపార్ట్ మెంట్ లో 147 డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. మూడు వేల టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారన్నారు. రాబోయే మూడేళ్లలో మూడు డీఎస్సీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇకపై ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువత బంగారు పునాదులు వేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**-నిరుద్యోగులను మోసగించిన జగన్**

ఏటా జాబ్ క్యాలెంటర్, డీఎస్సీ నిర్వహిస్తామంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మాట తప్పి నిరుద్యోగులను మోసగించారని మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని అసమర్థుడు జగన్ అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మెగా డీఎస్సీని మంత్రి నారా లోకేశ్ ఎంతో పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా నిర్వహించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడం ఓర్చుకోలేని జగన్... మెగా డీఎస్సీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**-మాది జెన్ జీ పక్షపాతి ప్రభుత్వం**

అంతకుముందు మంత్రి సవిత... పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాల నిర్దేశించుకుని, వాటిని సాధించాలని సూచించారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం గర్వపడేలా ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అవసరం మేరకే సెల్ ఫోన్లు ఉపయోగించాలని తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను ఏర్పాటు చేసి అందులో ఉద్యోగ అవకాశాలు, స్కిల్ పెంచునే విధానాలను పొందుపర్చామని, తమది జెన్ జీ పక్షపాత ప్రభుత్వమని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన పెన్షన్ల దరఖాస్తుకు ముగిసిన గడువు... అర్హత ప్రామాణికంగా ఎంపిక ప్రక్రియ

**-నేటి చివరి రోజు నాటికి నూతన పింఛన్ల కొరకు ఆన్లైన్లో అందిన దరఖాస్తులు 67134**
**-కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలనను గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

జిల్లాలో కొత్త పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసే సమయానికి ఆన్‌లైన్‌లో మొత్తం 67,134 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. - సచివాలయ (SGSW) సిబ్బంది కొత్త పెన్షన్ దరఖాస్తుల భౌతిక పరిశీలనను (Physical Verification) సెప్టెంబర్ 21 నాటికి పూర్తి చేయాలి. తహశీల్దార్లు ఒంటరి మహిళా పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి, సెప్టెంబర్ 21 నాటికి ఎంపీడీవో (MPDO) / మున్సిపల్ కమిషనర్లకు పంపాల్సి ఉంటుంది. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు వృత్తి ఆధారిత పెన్షన్ దరఖాస్తుల ధ్రువీకరణను సెప్టెంబర్ 21 నాటికి పూర్తి చేయాలి. మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తమ లాగ్ ఇన్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పెన్షన్లు 24 తేదీలోపు తప్పని సరిగా పరిశీలించి అర్హత మేరకు ధృవీకరించి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర స్థాయి అధికారులకు 24 తారీకు లోపు పంపవలసి ఉంటుంది. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడికీ అన్యాయం జరగకుండా, నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలు పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



## వికసిత్ భారత్ లక్ష్య సాధనపై కీలక చర్చలు.. ఢిల్లీ కాన్ఫరెన్స్‌లో మంత్రి పయ్యావుల

**ఢిల్లీ, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అవసరమైన ఆర్థిక వనరులు, పెట్టుబడుల సమీకరణ, దేశ ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై ఢిల్లీలో నిర్వహిస్తున్న *»Financing Indiaμs Journey Towards Viksit Bharatμ రెండురోజుల కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ కాన్ఫరెన్స్‌లో దేశ ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, రాష్ట్రాల ఆర్థిక పురోగతి, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో కేంద్ర--రాష్ట్రాల సమన్వయం తదితర అంశాలపై చర్చలు జరిగాయి.



## వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

**-రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు 2024 నుంచి జిల్లాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అనంతపురం, మీకు కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పెండింగ్ లేకుండా త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నవంబర్- 2024, సంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 24 శాఖలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన అస్యూరెన్స్ పనులన్నీ పూర్తి చేయకపోతే మన జిల్లా అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. 24 శాఖల హెచ్ ఓ డి లు అభివృద్ధి పనుల నిర్వహణలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాలులో 30 లక్షలతో మంజూరు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవనం వెంటనే పూర్తి చేయడం జరిగిందని ఇలా ప్రతి శాఖ తమకు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్ డి ఎ పిడి శైలజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని సప్తగిరి సర్కిల్‌లో ఘనంగా గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**-ఓంకారం పతాకావిష్కరణ.. ప్రశాంత వాతావరణంలో ముగించాలని పిలుపులి**
**-రహదారులు, కూడళ్లలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తులి**




**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 18 :**

జిల్లా కేంద్రంలోని సప్తగిరి సర్కిల్ సమీపంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈరోజు వినాయక శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. జగదీష్, ముఖ్య అతిథిగా హాజరై శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఓంకారం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. భక్తుల ందరూ ఆధ్యాత్మిక చింతనతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శోభాయాత్రను ప్రశాంతంగా ముగించాలని పిలుపునిచ్చారు. అనంతరం వినాయక ఊరేగింపు కొనసాగే ప్రధాన రహదారులు, కీలక కూడళ్లలో ఎస్పీ స్వయంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో పోలీసు బందోబస్తును ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710